

epaper. aksharakalam. com

# అక్షరకలం

తెలుగు దినపత్రిక

aksharakalam@gmail.com

సంపుటి : 19 సంచిక : 92 | 18-06-2026 గురువారం | ఎడిటర్ : పిట్టల రామకృష్ణ | నల్లగొండ | Published from Nalgonda, circulated throughout Telangana state | పేజీలు : 8 వెల : రూ.1.00




## 2వేల కోట్ల బడ్జెట్ లేకుండా అంత స్కామ్ సాధ్యమా

### హరీష్ వ్యాఖ్యలపై పొన్నం ఆగ్రహం

తెలంగాణ గురుకుల పాఠశాలల టెండర్లలో రూ.2,000 కోట్ల భారీ కుంభకోణం జరిగిందంటూ బీఆర్ఎస్ సీనియర్ నేత హరీశ్‌రావు చేసిన వ్యాఖ్యలు రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి. ఈ వ్యాఖ్యలపై రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ ఘాటుగా స్పందించారు. సంక్షేమ శాఖల్లో మొత్తం టెండర్ల విలువే రూ.2 వేల కోట్లు లేనప్పుడు, అంత మొత్తంలో స్కాం జరిగిందని ఎలా అంటారుని మంత్రి పొన్నం ప్రశ్నించారు. ఆధారాలు లేకుండా బలహీన వర్గాల అభివృద్ధి కోసం పనిచేస్తున్న శాఖలపై విమర్శలు చేయడం సరికాదన్నారు.

2

# ప్రభుత్వ పాఠశాలల్లో చదవటం నామోషీ కాదు

- ఆ భావన నుంచి అంతా బయటపడితే మంచిది
- ఇక్కడే మట్టిలో మాణిక్యాలను వెలికితీస్తాం
- సర్కార్ బడుల నుంచే ఐఎఎస్,ఐపిఎస్‌లు వచ్చారు
- అందరికీ విద్య లక్ష్యంగా తెలంగాణ పబ్లిక్ స్కూల్ ఏర్పాటు
- కులమతాలకు అతీతంగా విద్య అందించాలన్న లక్ష్యం
- ఆరుట్లలో రూ.15 కోట్లతో అంతర్జాతీయ ప్రమాణాలతో తెలంగాణ పబ్లిక్ స్కూల్
- స్కూల్‌ను ప్రారంభించిన సిఎం రేవంత్ రెడ్డి

వివరాలు 2లో..



**ప్రభుత్వ పాఠశాలల ద్వారా మట్టిలో మాణిక్యాలను వెలికితీ స్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. సమాజంలో అసమా నతలు పోవాలంటే అందరికీ నాణ్య మైన విద్య అవసరమని చెప్పకొ చ్చారు. ప్రభుత్వ బడుల్లో చదివి ఐఏఎస్, ఐపీఎస్, సీఎంలు అయినవాళ్లు ఉన్నారన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదవటం నామోషీ అనే ఆలోచన పోవాలని అన్నారు. బుధవారం రంగారెడ్డి జిల్లాలోని ఆరుట్లలో తెలంగాణ పబ్లిక్ స్కూల్‌ను సీఎం ప్రారంభించారు.**

ఆరుట్లలో రూ.15 కోట్లతో అంతర్జాతీయ ప్రమాణాలతో ఏర్పాటు చేసిన తెలంగాణ పబ్లిక్ స్కూల్‌ను సీఎం ప్రారంభించారు. స్కూల్‌లో డిజిటల్ క్లాస్‌రూమ్స్, లైబ్రరీ, ల్యాబ్స్, అత్యాధునిక కిచెన్, డైనింగ్ హాల్‌ను పరిశీలించారు. విద్యార్థులతో కలిసి అల్పాహారం తిన్నారు. ఆహ్లాదకరంగా ఏర్పాటు చేసిన మైదానంలో సరదాగా విద్యార్థులతో ఫుట్‌బాల్ ఆడారు.



## సర్‌తో ముస్లిం ఓట్ల తొలగింపు కుట్ర

### బెంగాల్, బాహార్‌లే ఇందుకు నిదర్శనం


### మీడియాతో మంత్రి అజారుద్దీన్ వ్యాఖ్య

'సర్' ప్రక్రియతో ముస్లింల ఓట్లను తొలగించే అవకాశముందని తెలంగాణ మంత్రి అజారుద్దీన్ షాకింగ్ కామెంట్స్ చేశారు. 'సర్' అందరి అంశమైనా.. ముస్లింల ఓట్లనే టార్గెట్ చేస్తారని ఆరోపించారు. పశ్చిమబెంగాల్, బిహార్‌లో ముస్లింల ఓట్లు తొలగించి బీజేపీ అధికారంలోకి వచ్చిందని విమర్శించారు. తెలంగాణలోనూ అలాంటి కుట్రలకు పాల్పడే ఛాన్స్ ఉందని ఆరోపించారు. బుధవారం గాంధీభవన్‌లో మీడియాతో మంత్రి అజారుద్దీన్ మాట్లాడారు. 'సర్' అంశంలో ప్రజలు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఎవరి ఓటుని వాళ్లే కాపాడుకునే బాధ్యత తీసుకోవాలని సూచించారు. 'సర్'లో తొలగించే ఓట్లతో గెలుపు, ఓటములు ఆధారపడి ఉంటాయని పేర్కొన్నారు.

2

## రాష్ట్రంలో సంక్షేమం లేదు..అంతా సంక్షోభమే

2



- దండుపాళ్యం బ్యాచ్ రాష్ట్రాన్ని దోచుకుంటోంది
- జిల్లాలో ముగ్గురు మంత్రులు ఉన్నా అభివృద్ధి సున్నా
- ఎప్పుడు ఎన్నికలు వచ్చినా కెసిఆర్ మళ్లీ సిఎం
- సర్‌పై కార్యకర్తలు అప్రమత్తంగా ఉండాల్సిందే
- పాలేరు నియోజకవర్గం బూత్ కార్యకర్తల భేటీలో కెటిఆర్

## ఆరుట్లలో సరదాగా గడిపిన సిఎం రేవంత్


### విద్యార్థులతో కలసి బ్రేక్ ఫాస్ట్..

### ఫుట్ బాల్ ఆడి విద్యార్థుల్లో ఉత్సాహం నింపిన సిఎం

**రంగారెడ్డి,**

: రంగారెడ్డి జిల్లాలోని ఆరుట్లలో తెలంగాణ పబ్లిక్ స్కూల్‌ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించారు. బుధవారం ప్రత్యేక హెలికాప్టర్‌లో జిల్లాకు చేరుకున్న సీఎం.. హెలిప్యాడ్ నుంచి తెలంగాణ పబ్లిక్ స్కూల్ వరకు పాఠశాలకు చెందిన బస్సులో ప్రయాణించారు. అనంతరం టీపీఎస్‌ను ప్రారంభించి.. విద్యార్థులతో కలిసి బ్రేక్‌ఫాస్ట్ చేశారు. స్కూల్ మేనేజ్‌మెంట్ కమిటీలతో మాట్లాడారు. ప్రీ-ప్రైమరీ విభాగాలను సందర్శించారు. పాఠశాల లైబ్రరీ, తరగతి గదులు, ఇన్నోవేషన్ ల్యాబ్, ఫిజిక్స్, బాటనీ, కెమిస్ట్రీ ల్యాబ్స్‌ను సందర్శించిన సీఎం.. అక్కడి సౌకర్యాలను పరిశీలించారు. అనంతరం తెలంగాణ పబ్లిక్ స్కూల్ ఆవరణలో సీఎం మొక్క నాటారు. డ్యాన్స్, మ్యూజిక్ రూమ్‌ను సందర్శించారు. ఫుట్‌బాల్ గ్రౌండ్‌ను సందర్శించి విద్యార్థులతో కలిసి ఫుట్‌బాల్ ఆడారు. కిచెన్‌ను సందర్శించి పూరీలు చేశారు. మొత్తంగా సరదాగా గడిపారు. తెలంగాణ పబ్లిక్ స్కూల్ ప్రారంభోత్సవం సందర్భంగా ఆరుట్లలో బహిరంగ సభను ఏర్పాటు చేయగా.. సీఎం రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి మంత్రి శ్రీధర్ బాబు, ప్రభుత్వ సలహాదారు కే. కేశవరావు, మండలి చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి, ఎంపీలు వేం నరేందర్ రెడ్డి, రఘువీర్ రెడ్డి, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఉన్నతాధికారులు హాజరయ్యారు.



2

## టెలిగ్రామ్ యాప్ నిషేధం బుర్రతక్కువ పని

నీట్-యూజీ రీ-ఎగ్జామ్ నేపథ్యంలో టెలిగ్రామ్ యాప్‌ను తాత్కాలికంగా నిషేధించాలన్న కేంద్ర ప్రభుత్వ నిర్ణయం వివాదాన్ని రేకెత్తించింది. కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ, ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ సహా ప్రతిపక్ష నాయకులు ఈ చర్యను తీవ్రంగా విమర్శించారు.

## రెండోవిడతలో గుడిసువాసులకు ప్రాధాన్యం

### 75 వేల గుడిసెవాసుల దరఖాస్తులపై క్షేత్రస్థాయి పరిశీలన

### గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

**హైదరాబాద్,**

ఇందిరమ్మ ఇళ్ల రెండో విడతలో గుడిసె వాసులకే తొలి ప్రాధాన్యం ఇస్తామని తెలంగాణ గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. బుధవారం హైదరాబాద్‌లో ఇందిరమ్మ ఇళ్లపై గృహ నిర్మాణ శాఖ ఉన్నతాధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు. రాష్ట్రవ్యాప్తంగా గుడిసెల గుర్తింపునకు ప్రత్యేక సర్వే నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. 75 వేల గుడిసెవాసుల దరఖాస్తులపై క్షేత్రస్థాయి పరిశీలన చేస్తామన్నారు. అర్హుల ఎంపిక పూర్తి పారదర్శకతతో చేపడతామని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల కోసం దరఖాస్తు చేయని



గుడిసె వాసులకు మరో అవకాశం ఇస్తున్నట్లు మంత్రి పొంగులేటి ప్రకటించారు. రెండో విడతలో 2.50 లక్షల ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం చేపడతామని వివరించారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో 2 వేల ఇళ్లు నిర్మిస్తామని వెల్లడించారు. అలాగే రూఫ్ రీప్లేస్‌మెంట్ పథకానికి కూడా ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తామన్నారు. ప్రతి నియోజకవర్గానికి 500 ఇళ్లు నిర్మిస్తామని.. తద్వారా రాష్ట్రవ్యాప్తంగా 50 వేల కుటుంబాలకు లబ్ది చేకూరుతుందని పేర్కొన్నారు. ప్రమాదకర ఇంటి పైకప్పుల మార్పునకు రూ. 2 లక్షల వరకు సాయం అందిస్తామని పొంగులేటి శ్రీనివాసరెడ్డి చెప్పారు.

# రాష్ట్రంలో సంక్షేమం లేదు..అంతా సంక్షోభమే

దండుపాళ్యం బ్యాచ్ రాష్ట్రాన్ని దోచుకుంటోంది

జిల్లాలో ముగ్గురు మంత్రులు ఉన్నా అభివృద్ధి సున్నా

ఎప్పుడు ఎన్నికలు వచ్చినా కెసిఆర్ మళ్లీ సిఎం

సర్‌పై కార్యకర్తలు అప్రమత్తంగా ఉండాల్సిందే

పాలేరు నియోజకవర్గ బూత్ కార్యకర్తల భేటీలో కెటిఆర్






ఖమ్మం అక్షరకలం ప్రతినిధి

రాష్ట్రంలో సంక్షేమం లేదని.. ఎక్కడ చూసినా కూల్చివేతలే అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. తెలంగాణలో రాక్షస పాలన సాగుతోందని ఆయన విమర్శించారు. దండుపాళ్యం ముఠాకు అధ్యక్షుడు రేవంత్ రెడ్డి అయితే ఇక్కడ మంత్రులు ఆయనను మించిపోయారంటూ దుయ్యబట్టారు. రెవెన్యూ మంత్రి అవినీతికి హద్దు లేకుండా పోయిందని ఆరోపించారు. ఖమ్మం జిల్లాలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పర్యటించారు. పాలేరు నియోజకవర్గం వెంకటగిరిలో బూత్‌లెవల్ కార్యకర్తల శిక్షణా కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. కేసీఆర్ ప్రాణాలకు తెగించి తెలంగాణ సాధించారని అన్నారు. కేసీఆర్ మళ్లీ రావాలని తెలంగాణ ప్రజలు కోరుతున్నారన్నారు. రాష్ట్రంలో ఎప్పుడు ఎన్నికలు జరిగినా వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని, తిరిగి కేసీఆర్ సీఎం కావడం ఖాయమని ఆ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ధీమా వ్యక్తం చేశారు. వ్యవసాయం సంక్షోభంలోకి పోతే పట్టించుకున్న దిక్కు లేదని కేటీఆర్ విమర్శించారు. ఆర్థిక మంత్రి కమిషన్లకు అక్రమాలకు అంతం లేదన్నారు. రాష్ట్రంలో రైతులు అష్టకష్టాలు పడుతున్నారని.. వారికి కనీసం యూరియా ఇచ్చే పరిస్థితి లేదని మాజీ మంత్రి అన్నారు. కేసీఆర్ చేసిన అప్పు..కాళేశ్వరం, భక్తరామదాసు, తెలంగాణ అభివృద్ధి, ప్రజల సంక్షేమం కోసమని స్పష్టం చేశారు. పేద విద్యార్థుల కోసం మెడికల్ కళాశాలలు, నర్సింగ్ కళాశాలలు ఏర్పాటు చేశామని చెప్పుకొచ్చారు. బూత్‌ల వారీగా బలమైన కార్యకర్తల నిర్మాణం జరగాలని కేటీఆర్ అన్నారు. సర్ అంటే స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ అని.. దేశంలో ఇప్పటికి 13 సార్లు జరిగిందని.. ఇప్పుడు 14వ సారి అని తెలిపారు. సర్‌ను పట్టించుకోక పోతే నష్టం తప్పదన్నారు. ఈనెల 25 నుంచి వచ్చే నెల25 వరకూ ఈ కార్యక్రమం జరుగుతుందన్నారు. ప్రతి బూత్‌లో బీఆర్ఎస్ కార్యకర్తలు ప్రతి ఒక్క అంశాన్ని ప్రస్తావించాలని సూచించారు. ఇది చాలా కీలకమైన సమయమని, ఒక్క ఓటు కూడా పోకుండా చూసుకోవాలన్నారు. 'నిజాయతీగా ఎన్నికలు జరిగితే కేసీఆర్ ఈరోజు 100 సీట్లతో గెలుస్తారు.. నిజాయతీగా గెలవాలంటే మనం జాగ్రత్తగా ఉండాలి' అంటూ కార్యకర్తలకు కేటీఆర్ సూచించారు. జిల్లాలో ముగ్గురు మంత్రులు ఉన్నా జిల్లా ప్రజలకు ఒరిగిందేమి లేదన్నారు. దాచుకోవడం దోచుకోవడం తప్ప జిల్లా అభివృద్ధికి వారు పాటుపడిందేమి లేదని స్వార్థ ప్రయోజనాల కోసమే పాలన కొనసాగిస్తున్నారన్నారు. ఒక మంత్రి భూముల కబ్జాలకు పాల్పడుతుంటే, మరో మంత్రి వ్యవసాయ రంగాన్ని తీవ్ర సంక్షోభంలోకి నెట్టారన్నారు. ఇక ఆర్థిక మంత్రి రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని అస్తవ్యస్తం చేశారని విమర్శించారు. ప్రతిరోజు కేసీఆర్ అప్పులు చేశాడని మొరుగుతున్న నాయకులు ఎందుకు చేశారో బదులిచ్చారు. కేసీఆర్ చేసిన అప్పులకు రాష్ట్రంలో జరిగిన అభివృద్ధి సజీవ సాక్షాలుగా ఉన్నాయన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రెండున్నర ఏళ్లలో లక్షల కోట్లు అప్పుచేసి ఏమి అభివృద్ధి చేసిందో రాష్ట్ర ప్రజలందరూ చూస్తున్నారన్నారు. రాష్ట్ర రెవెన్యూ మంత్రి ఆలేరు ఎమ్మెల్యే పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి భూ దందాలకు పాల్పడుతూ అనేక అక్రమాలకు ఊతమిస్తున్నారన్నారు. ఇందుకు సంబంధించిన వీడియో దృశ్యాలను సభా వేదికపై ప్రదర్శించారు. మరికొద్ది రోజుల్లో ఎస్ ఐ ఆర్ పక్రియ ప్రారంభం కాబోతున్న నేపథ్యంలో ప్రతి బిఎల్ఎ అప్రమత్తంగా ఉండాలన్నారు. అర్హత గల వ్యక్తుల ఓటర్లు తొలగించకుండా ఎలాంటి చర్యలు తీసుకోవాలో దిశా నిర్దేశర చేశారు. డిజిటల్ సభ్యత్వ నమోదులో యువత క్రియాశీలక పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. జిల్లా పర్యటనకు



వచ్చిన యువ నేత కేటీఆర్ కు అటు హెల్ప్ వద్ద ఇటు సభా ప్రాంగణం వద్ద కార్యకర్తలు నాయకులు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, ఎమ్మెల్సీలు తక్కలపల్లి రవీందర్రావు, తాత మధుసూదన్, మాజీ ఎమ్మెల్యేలు మెచ్చ నాగేశ్వరరావు, తాటి వెంకటేశ్వర్లు, డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్, జిల్లా పరిషత్ మాజీ అధ్యక్షుడు లింగాల కమల్ రాజ్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఏనుగుల రాకేష్ రెడ్డి, దిండిగాల రాజేందర్, మరికంటి ధనలక్ష్మి, పాలేరు నియోజకవర్గ నాలుగు మండలాల పార్టీ మాజీ అధ్యక్షులు బెల్లం వేణుగోపాల్, భాషపోయిన వీరన్న, పున్నం బ్రహ్మయ్య, వేముల వీరయ్య పాల్గొన్నారు

# ప్రభుత్వ పాఠశాలల్లో చదవటం నామోషీ కాదు

ఆ భావన నుంచి అంతా బయటపడితే మంచిది

ఇక్కడే మట్టిలో మాణిక్యాలను వెలికితీస్తాం

సర్కార్ బడుల నుంచే ఐఎఎస్,ఐపిఎస్‌లు వచ్చారు

అందరికీ విద్య లక్ష్యంగా తెలంగాణ పబ్లిక్ స్కూల్ ఏర్పాటు

కులమతాలకు అతీతంగా విద్య అందించాలన్న లక్ష్యం

ఆరుట్లలో రూ.15 కోట్లతో అంతర్జాతీయ ప్రమాణాలతో తెలంగాణ పబ్లిక్ స్కూల్

స్కూల్‌ను ప్రారంభించిన సిఎం రేవంత్ రెడ్డి



రంగారెడ్డి, అక్షరకలం ప్రతినిధి

ప్రభుత్వ పాఠశాలల ద్వారా మట్టిలో మాణిక్యాలను వెలికితీస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. సమాజంలో అసమానతలు పోవాలంటే అందరికీ నాణ్యమైన విద్య అవసరమని చెప్పుకొచ్చారు. ప్రభుత్వ బడుల్లో చదివి ఐఏఎస్, ఐపీఎస్, సీఎంలు అయినవాళ్లు ఉన్నారన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదవటం నామోషీ అనే ఆలోచన పోవాలని అన్నారు. బుధవారం రంగారెడ్డి జిల్లాలోని ఆరుట్లలో తెలంగాణ పబ్లిక్ స్కూల్‌ను సీఎం ప్రారంభించారు. ఆరుట్లలో రూ.15 కోట్లతో అంతర్జాతీయ ప్రమాణాలతో ఏర్పాటు చేసిన తెలంగాణ పబ్లిక్ స్కూల్‌ను సీఎం ప్రారంభించారు. స్కూల్‌లో డిజిటల్ క్లాస్‌రూమ్స్, లైబ్రరీ, ల్యాబ్స్, అత్యాధునిక కిచెన్, డైనింగ్ హాల్‌ను పరిశీలించారు. విద్యార్థులతో కలిసి అల్పాహారం తిన్నారు. ఆహ్లాదకరంగా ఏర్పాటు చేసిన మైదానంలో సరదాగా విద్యార్థులతో ఫుట్‌బాల్ ఆడారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడారు. కార్పొరేట్ స్థాయిలో ప్రభుత్వ స్కూల్‌ను సర్కార్ నిర్మించింది. స్కూల్ ప్రారంభోత్సవం సందర్భంగా అక్కడ ఏర్పాటు చేసిన బహిరంగ సభలో సీఎం మాట్లాడుతూ.. ఆరుట్ల పాఠశాలను పైలట్ ప్రాజెక్టుగా నిర్మించామని తెలిపారు. విద్యాశాఖపై ప్రభుత్వం రూ.27 వేల కోట్లు ఖర్చు చేస్తోందని వెల్లడించారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యపై తల్లిదండ్రులకు అపోహలు ఉన్నాయని.. అందరి అపోహలు తొలగించేందుకే తెలంగాణ పబ్లిక్ స్కూల్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. విద్యా వ్యవస్థను ప్రక్షాళన చేసేందుకే విద్యా కమిషన్ వేశామని ముఖ్యమంత్రి తెలిపారు. విద్య మాత్రమే మన జీవితాలను సమూలంగా మార్చగలదన్నారు. విద్య ఖర్చు కాదని.. పెట్టుబడి అని చెప్పుకొచ్చారు. విద్యతో సమాజంలో మార్పు తీసుకురావాలని ప్రయత్నిస్తున్నామని అన్నారు. గత ప్రభుత్వం వర్గానికొక స్కూల్ పెట్టి కుల వ్యవస్థను ప్రోత్సహించిందని సీఎం విమర్శించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ అంటూ కులానికొక స్కూల్ పెట్టారన్నారు. కుల వ్యవస్థను నిర్మూలించేందుకే ఇంటిగ్రేటెడ్ స్కూళ్లు నిర్మిస్తున్నామని వివరించారు. మెస్సీని హైదరాబాద్‌కు తీసుకువస్తే విమర్శలు చేశారని.. క్రీడాకారుల్లో స్ఫూర్తి నింపేందుకే మెస్సీని తీసుకువచ్చామని తెలిపారు. మెస్సీ.. డ్రగ్స్ ముఠా లీడర్ కాదని, ఆర్థిక నేరగాడు కాదన్నారు. గత ప్రభుత్వం యూనిఫామ్‌లు ఇస్తే.. నెల రోజులకే చిరిగి పోయాయని విమర్శిస్తూ.. ఈ ప్రభుత్వం నాణ్యమైన వస్తువులతో విద్యా కిట్ ఇస్తోందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. రాష్ట్రంలోని 27 లక్షల మంది విద్యార్థులకు తెలంగాణ పబ్లిక్ స్కూల్ స్ఫూర్తినిస్తుందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. సమాజంలో అసమానతలు పోవాలంటే అందరికీ నాణ్యమైన విద్య అవసరం అన్నారు. త్వరలోనే యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీని ప్రారంభిస్తాం. క్రీడాకారుల్లో స్ఫూర్తి నింపేందుకు మెస్సీని హైదరాబాద్‌కు తీసుకొస్తే విమర్శలు చేశారు. విద్యాకిట్ల పంపిణీ కోసం రూ.680 కోట్లతో టెండర్లు పిలిచాం. రూ.680 కోట్ల టెండర్లలో రూ.2వేల కోట్ల స్కామ్ జరిగిందని ఒకాయన అంటున్నారు.. ఎలా సాధ్యమో చెప్పాలి. విద్యారంగంలో తెలంగాణను దేశానికే ఆదర్శంగా నిలుపుతాం' అని సీఎం అన్నారు. ప్రైవేటు పాఠశాలలకు ఏమాత్రం తీసిపోని విధంగా పేద విద్యార్థులకు నాణ్యమైన ఉచిత విద్యను అందించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన తెలంగాణ పబ్లిక్ స్కూల్విద్యా రంగంలో కొత్త అధ్యాయానికి నాంది పలికిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ప్రభుత్వ విద్యా వ్యవస్థను బలోపేతం చేయడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. ఈ విద్యా నమూనా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 25 లక్షల మంది విద్యార్థులకు స్ఫూర్తినిస్తుందని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రూ.3 లక్షల కోట్ల బడ్జెట్‌లో విద్యాశాఖ కోసం రూ.8,500 కోట్లను కేటాయించిందని ఆయన వెల్లడించారు. విద్యారంగాన్ని మరింత బలోపేతం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివితే ఉద్యోగాలు రావన్న అపోహలు పేద ప్రజల్లో ఉన్నాయని, ఆ నమ్మకాన్ని తొలగించేందుకే తెలంగాణ పబ్లిక్ స్కూల్స్‌ను ఏర్పాటు చేశామని సీఎం వివరించారు. విద్యా కమిషన్ వివిధ జిల్లాలు, రాష్ట్రాలు, దేశాలను సందర్శించి రూపొందించిన నివేదిక ఆధారంగానే ఈ కొత్త విద్యా విధానాన్ని అమలు చేస్తున్నామని తెలిపారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ చెప్పిన 'దేశ భవిష్యత్ తరగతి గదుల్లోనే ఉంది' అనే భావనను స్ఫూర్తిగా తీసుకుని విద్యా రంగంలో మార్పులు తీసుకొస్తున్నామని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. విద్య ద్వారానే సమాజంలో సమూల మార్పు సాధ్యమవుతుందని, అందుకే విద్యా వ్యవస్థపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని చెప్పారు. ఆరుట్ల టీపీఎస్‌లో ఇప్పటికే 1,814 మంది విద్యార్థులు చేరారని సీఎం తెలిపారు. భారీగా దరఖాస్తులు రావడంతో అడ్మిషన్లు లేవని బోర్డు పెట్టాల్సిన పరిస్థితి వచ్చిందని చెప్పారు. ఈ విజయానికి అక్కడి ఉపాధ్యాయుల కృషే కారణమని, వారు రాష్ట్రానికి ఆదర్శంగా నిలిచారని కొనియాడారు. తాను కూడా గ్రామీణ ప్రాంతంలోని ప్రభుత్వ పాఠశాలలోనే చదువుకున్నానని సీఎం గుర్తు చేసుకున్నారు. ఆరో తరగతి చదవడానికి రోజూ ఆరు కిలోమీటర్లు నడిచి వెళ్లేవాడినని చెప్పారు. తమ కుటుంబం ఆర్థికంగా బాగానే ఉన్నప్పటికీ చదువుకున్నవారు లేరని, 17 ఏళ్ల వయస్సులోనే రాజకీయాల్లోకి వచ్చానని వివరించారు. దేశ ప్రధానులు, రాష్ట్ర ముఖ్యమంత్రులు సహా ఎన్నో ప్రముఖులు ప్రభుత్వ పాఠశాలల్లోనే చదివి ఉన్నత స్థానాలకు చేరుకున్నారని ఆయన పేర్కొన్నారు. సమాజంలో కులాల మధ్య గోడలు నిర్మిస్తున్నారని, ఆ గోడలను కూల్చాలనే ఉద్దేశంతో అన్ని వర్గాల పిల్లలు కలిసి చదివేలా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్‌ను నిర్మిస్తున్నామని సీఎం తెలిపారు. విద్య ద్వారా సమానత్వాన్ని పెంపొందించడం ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. విద్యతో పాటు క్రీడలకు కూడా ప్రాధాన్యం ఇస్తున్నామని రేవంత్ రెడ్డి తెలిపారు. 140 కోట్ల జనాభా ఉన్న దేశం ఒలింపిక్స్‌లో ఆశించిన స్థాయిలో పతకాలు సాధించలేకపోతోందని అన్నారు. ఇటీవల దక్షిణ కొరియాను సందర్శించి అక్కడి క్రీడా విధానాలను అధ్యయనం చేశానని చెప్పారు. 2034 నాటికి తెలంగాణ నుంచి ఒలింపిక్స్‌లో గోల్డ్ మెడల్ సాధించే క్రీడాకారులను తయారుచేయాలన్నదే తమ లక్ష్యమని పేర్కొన్నారు. రాజకీయ స్వార్థంతో కొందరు అభివృద్ధి కార్యక్రమాలను కూడా వ్యతిరేకిస్తున్నారని విమర్శించారు. విద్యార్థులకు నాణ్యమైన స్కూల్ కిట్లు అందించేందుకు పారదర్శకంగా టెండర్లు నిర్వహించినప్పటికీ.. కొందరు అవినీతి ఆరోపణలు చేస్తున్నారని రేవంత్ రెడ్డి అన్నారు. ఉన్నత విద్యావంతులు కూడా వాస్తవాలు తెలుసుకోకుండా ఆరోపణలు చేయడం బాధాకరమని అన్నారు. రాష్ట్ర యువతను మత్తు పదార్థాల బారిన పడకుండా కాపాడేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని సీఎం తెలిపారు. ఈ నెల 19న హైదరాబాద్ లోని ఎల్బీ స్టేడియంలో గవర్నర్ సమక్షంలో డ్రగ్స్, గంజాయికి వ్యతిరేకంగా భారీ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు వెల్లడించారు. కార్యక్రమంలో మంత్రి శ్రీధర్ బాబు, ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## 2వేల కోట్ల బడ్జెట్ లేకుండా అంత స్కామ్ సాధ్యమా

హరీష్ వ్యాఖ్యలపై పొన్నం ఆగ్రహం

హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి

తెలంగాణ గురుకుల పాఠశాలల టెండర్లలో రూ.2,000 కోట్ల భారీ కుంభకోణం జరిగిందంటూ బీఆర్ఎస్ సీనియర్ నేత హరీశ్‌రావు చేసిన వ్యాఖ్యలు రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి. ఈ వ్యాఖ్యలపై రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ ఘాటుగా స్పందించారు. సంక్షేమ శాఖల్లో మొత్తం టెండర్ల విలువే రూ.2 వేల కోట్లు లేనప్పుడు, అంత మొత్తంలో స్కాం జరిగిందని ఎలా అంటారుని మంత్రి పొన్నం ప్రశ్నించారు. ఆధారాలు లేకుండా బలహీన వర్గాల అభివృద్ధి కోసం పనిచేస్తున్న శాఖలపై విమర్శలు చేయడం సరికాదన్నారు. హరీశ్‌రావు చేసిన వ్యాఖ్యలు పూర్తిగా అసత్యమని, వాటిని నిరూపిస్తే ప్రభుత్వం దేనికైనా సిద్ధంగా ఉందని మంత్రి స్పష్టం చేశారు. రాజకీయ లబ్ధి కోసం నిరాధార ఆరోపణలు చేయడం మానుకోవాలని సూచించారు. బలహీన వర్గాల సంక్షేమాన్ని లక్ష్యంగా పెట్టుకుని ప్రభుత్వం అనేక కార్యక్రమాలు అమలు చేస్తోందని, అలాంటి వర్గాలను మాటలతో కించపరచే ప్రయత్నాలు చేయొద్దని హితవు పలికారు. ప్రజలను తప్పుదోవ పట్టించేలా ఆరోపణలు చేస్తే తెలంగాణ సమాజం చూస్తూ ఊరుకోదని పొన్నం ప్రభాకర్ హెచ్చరించారు. ఈ నేపథ్యంలోనే బీజేపీ వ్యతిరేక ఓట్లను తొలగించే లక్ష్యంతోనే సర్ ప్రక్రియను తీసుకొచ్చారని మంత్రి పొన్నం ప్రభాకర్ వ్యాఖ్యానించారు.

## టెలిగ్రామ్ యాప్ నిషేధం బుర్రతక్కువ పని

కేంద్రం తీరుపై మండిపడ్డ రాహుల్, కేజ్రీవాల్

న్యూఢిల్లీ,

:నీట్-యూజీ రీ-ఎగ్జామ్ నేపథ్యంలో టెలిగ్రామ్ యాప్‌ను తాత్కాలికంగా నిషేధించాలన్న కేంద్ర ప్రభుత్వ నిర్ణయం వివాదాన్ని రేకెత్తించింది. కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ, ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ సహా ప్రతిపక్ష నాయకులు ఈ చర్యను తీవ్రంగా విమర్శించారు. 'ఈ చర్య నిజంగా పేపర్ లీక్‌లను నిరోధిస్తుందా' అని వారు సందేహాలు వ్యక్తం చేశారు. పరీక్షా పేపర్ లీక్‌లను అరికట్టడంలో విఫలమైన ప్రభుత్వం విద్యార్థులను లక్ష్యంగా చేసుకుంటోందని ఆరోపించారు 'పేపర్ లీక్ మాఫియాపై చర్యలు తీసుకోవాల్సింది పోయి, టెలిగ్రామ్‌ను నిషేధించారు. ఇది సమస్యకు పరిష్కారం కాదు. దొంగలను పట్టుకోలేక, బాధితుల తలుపులకు తాళం వేస్తున్నారు. లక్షలాది మంది విద్యార్థులు ఏళ్లుగా టెలిగ్రామ్‌ను ఉపయోగించుకుని నోట్స్, టెస్ట్ సిరీస్‌లు, డిస్కషన్‌లతో చదువుకుంటున్నారు. ఆ సౌకర్యాన్ని లాక్కోవడం పేపర్ లీక్‌లకు పరిష్కారం ఎలా అవుతుంది' అని సోషల్ మీడియా ద్వారా రాహుల్ విమర్శించారు. అరవింద్ కేజ్రీవాల్ కూడా ఈ అంశంపై స్పందించారు.

## సర్‌తో ముస్లిం ఓట్ల తొలగింపు కుట్ర

బెంగాల్, బాహార్‌లే ఇందుకు నిదర్శనం

మీడియాతో మంత్రి అజారుద్దీన్ వ్యాఖ్య

హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి

'సర్' పక్రియతో ముస్లింల ఓట్లను తొలగించే అవకాశముందని తెలంగాణ మంత్రి అజారుద్దీన్ షాకింగ్ కామెంట్స్ చేశారు. 'సర్' అందరి అంశమైనా.. ముస్లింల ఓట్లనే టార్గెట్ చేస్తారని ఆరోపించారు. పశ్చిమబెంగాల్, బిహార్‌లో ముస్లింల ఓట్లు తొలగించి బీజేపీ అధికారంలోకి వచ్చిందని విమర్శించారు. తెలంగాణలోనూ అలాంటి కుట్రలకు పాల్పడే ఛాన్స్ ఉందని ఆరోపించారు. బుధవారం గాంధీభవన్‌లో మీడియాతో మంత్రి అజారుద్దీన్ మాట్లాడారు. 'సర్' అంశంలో ప్రజలు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఎవరి ఓటుని వాళ్లే కాపాడుకునే బాధ్యత తీసుకోవాలని సూచించారు. 'సర్'లో తొలగించే ఓట్లతో గెలుపు, ఓటములు ఆధారపడి ఉంటాయని పేర్కొన్నారు. తాను ఎప్పుడూ మాట్లాడినా.. నిజాయితీగా మాట్లాడుతానని మంత్రి అజారుద్దీన్ తెలిపారు. తనకు తెలుగు రాయడం, చదవడం వచ్చు అని వివరించారు. తెలుగులో మాట్లాడటం మాత్రం కొంత ఇబ్బందిగా ఉంటుందని అన్నారు. చిన్నప్పుడు తెలుగులో రాయడం, చదవడం ప్రాక్టీస్ చేసేవాడినని తెలిపారు. తెలుగులో మాట్లాడితే తప్పులు పోతే కొంత ఇబ్బందిగా ఉంటుందని చెప్పారు. తనకు సులువుగా ఉండే భాషలోనే తాను మాట్లాడుతానని అన్నారు. తమ ప్రభుత్వంపై ప్రతిపక్షాలు అనవసరపు విమర్శలు చేస్తూనే ఉంటాయని ధ్వజమెత్తారు. సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో తెలంగాణలో అద్భుతమైన పాలన అందిస్తున్నామని వ్యాఖ్యానించారు. విద్యారంగంపై సీఎం ప్రత్యేక శ్రద్ధ చూపిస్తున్నారని మంత్రి ఉద్ఘాటించారు. కేసీఆర్ హయాంలో పెండింగ్‌లో పెట్టిన ఫీజు రీయింబర్స్‌మెంట్‌ని తమ ప్రభుత్వం చెల్లిస్తోందని స్పష్టం చేశారు. తాను మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత చాలామంది పేదలకు సాయపడ్డానని.. పలు సమస్యలు పరిష్కరించానని తెలిపారు. తనకు పబ్లిసిటీపై మోజు లేదని అన్నారు. 200 మందికి పైగా ఆయా సమస్యలు పరిష్కరించాలని తనకు దరఖాస్తులు ఇచ్చారని తెలిపారు. ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించాలని అధికారులకు సూచించానని మంత్రి అజారుద్దీన్ పేర్కొన్నారు.



# అంబేద్కర్.విగ్రహపుననిర్మాణంకొరకు. ఐటిసిపిఎస్పిడిఅధికారులతోచర్చలు.



అక్షర కలం / భద్రాచలం

భద్రాచల అంబేద్కర్ సెంటర్లో గల అంబేద్కర్ విగ్రహ పునః నిర్మాణం పనుల కోసం ఐటిసి అధికారి చంగల్ రావు,మరియు సివిల్ ఇంజనీర్ లతో ఎస్సీ ఎస్టీ బీసీ మరియుమైనార్టీనాయకులుకలిసిచర్చించడంజరిగింది.అంబేద్కర్ విగ్రహానికి కావాల్సిన లైటింగ్,సేఫ్టీ గ్రిల్,ఫౌండేషన్ యొక్క నమూనా చర్చించివివరించారు.అతిత్వరలోనిర్మాణపనులుమొదలుపెడతాం అని ఐటిసిపిఎస్పీడీఅధికారులుచెప్పడం జరిగింది.ఈకార్యక్రమానికిముర్ల.రమేష్,ముద్ద.పిచ్చయ్య,ఇమంది.నాగేశ్వరరావు,దాసరి.శేఖర్,పొదుతురీ.ప్రేమ్ సాయి,పులి.ప్రసాద్,తదితరులుపాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించాలి... జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్

## ఓటరు మ్యాపింగ్ ప్రక్రియ వంద శాతం చేపట్టాలి

### స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ పై రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్

అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి :



అర్హులైన ప్రతిఒక్కరికి ఓటు హక్కు కల్పించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ అన్నారు. బుధవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో రాజకీయ పార్టీల ప్రతినిధులతో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ పై సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, క్షేత్ర స్థాయిలో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమం ఈ నెల 25 నుండి ప్రారంభం కానుందని తెలిపారు. రాజకీయ పార్టీలు ప్రతి పోలింగ్ కేంద్రానికి బూత్ స్థాయి ఏజెంట్ ల నియామకం చేయాలని, ఇంకనూ నియామకం చేయని రాజకీయ పార్టీలు వెంటనే ప్రక్రియ పూర్తి చేసి, జాబితా సమర్పించాలని అన్నారు. బూత్ స్థాయి అధికారులతో, బూత్ స్థాయి ఏజెంట్ లు ఇంటింటి ఎన్యుమరేషన్ లో పాల్గొనాలన్నారు. ఇంకనూ మ్యాపింగ్ కాని వారి నుండి 11 రకాల ధృవీకరణలో ఏది ఉన్న సేకరించి బూత్ స్థాయి అధికారికి అందజేయాలన్నారు. 1987 కంటే ముందు పుట్టిన వారు స్వంతంగా, 1987 నుండి 2004 మధ్యలో పుట్టిన వారు స్వంతం తో పాటు తల్లిదండ్రుల్లో ఒకరి, 2004 తర్వాత పుట్టిన వారు స్వంతంతో పాటు తల్లిదండ్రులు, తల్లిదండ్రులు లేకపోతే తాత/నానమ్మ ల ధృవీకరణలు ఆధార్ తో పాటు సమర్పించాల్సి ఉంటుందన్నారు. బూత్ స్థాయి అధికారులు, బూత్ స్థాయి ఏజెంట్ లు జూన్ 25 నుండి ఇంటింటికి తిరిగి ఎన్యుమరేషన్ ఫారాలు రెండు కాపీలు నింపి, ఒకటి ఓటరుకు, ఒకటి బూత్ స్థాయి అధికారుల వద్ద ఉంచుకోవాలన్నారు. మ్యాపింగ్ అయిన వారు ఎటువంటి డాక్యుమెంట్స్ సమర్పించాల్సిన అవసరం లేదని, మ్యాపింగ్ కానివారు 11 రకాల ధృవీకరణలలో ఏదో ఒకటి సమర్పించాలని కలెక్టర్ తెలిపారు. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ లో ప్రజలు భాగస్వామ్యం అవ్వాలని, ఇందుకై విస్తృత ప్రచారం కల్పించాలని కలెక్టర్ అన్నారు.ఈ సమావేశంలో ఖమ్మం మునిసిపల్ కార్పొరేషన్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, ట్రైనీ కలెక్టర్ పారస్ కుమార్, ఖమ్మం ఆర్డీవో శ్రీనివాస్, ఎస్డీసి సదానందం, కలెక్టరేట్ ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ ఎంఏ. రాజు, డిటి అన్సారీ, బిజెపి పార్టీ ప్రతినిధులు వి. రాజేష్, బి. శ్యామ్ సుందర్, బిఆర్ఎస్ పార్టీ ప్రతినిధులు లింగనబోయిన సతీష్ బాబు, బి. జసవంత్, ఆమ్ ఆద్మీ పార్టీ ప్రతినిధి పి. నరేందర్ రావు, టిడిపి పార్టీ ప్రతినిధి పాలడుగు టిఆర్ కృష్ణ ప్రసాద్, సిపిఐ ఎం పార్టీ ప్రతినిధులు నెల్లూరి వీరబాబు, వై. రవి కుమార్, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి ఏ. గోపాల్ రావు, బీఎస్పీ పార్టీ ప్రతినిధి చెరుకుపల్లి నాగేశ్వరరావు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మఇల్లుగృహప్రవేశకార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే, డా,,తెల్లం.వెంకట్రావు,

అక్షర కలం / భద్రాచలం



భద్రాచలం,ఎఎంసి,కాలనీలో దేగల ప్రదీప్,పల్లవి,ఇందిరమ్మఇల్లునిర్మించుకొని,గృహప్రవేశ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు, మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటుచేసిన ఇందిరమ్మ ఇండ్లు పథకంద్వారానిరుపేదప్రజలసొంతింటి గల నెరవేరుతున్న సందర్భంగా గృహప్రవేశానికి విచ్చేసిన స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు, గారికి అభినందనలు తెలియజేసి, ఎమ్మెల్యేచేతుల మీదుగా రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.లబ్ధిదారుల కుటుంబ సభ్యులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు ఎనుమల రేవంత్ రెడ్డి కి, ఉపముఖ్యమంత్రి వర్యులు మల్లు భట్టి విక్రమార్క కి, రెవెన్యూ శాఖ గృహ నిర్మాణ శాఖ మంత్రివర్యులు పొంగలేటి శ్రీనివాస్ రెడ్డి కి, స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు కి, ఇందిరమ్మఇల్లుమంజూరైనసందర్భంగా హృదయపూర్వకంగాకృతజ్ఞతలు తెలిపారు.గృహప్రవేశం సందర్భంగా లబ్ధిదారులకు నూతన వస్త్రాలు సమర్పించారు.అనంతరం దేగల ప్రదీప్ – పల్లవి దంపతులు ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావునిశాలువాతో సత్కరించారు.అనంతరంకాలనీవాసులతో ముచ్చటించిన ఎమ్మెల్యే ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు రత్నం.రమాకాంత్,గాడి.విజయ్,వేముల.అనిల్,కుటుంబసభ్యులు,కాలనీవాసులుతదితరులుపాల్గొన్నారు.

# భారీ వర్షాల వల్ల ఏ ఒక్కరికి ఇబ్బందులు తలెత్తకుండా పోలీస్ యంత్రాంగం ముందస్తు అప్రమత్తం...

### నకిలీ విత్తనాలు అంటగట్టి రైతులను మోసం చేయాలని చూస్తే ఉపేక్షించేది లేదు..

### వీడియో కాన్ఫరెన్స్ లో పోలీస్ కమిషనర్ సునీల్ దత్

అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:



జిల్లాలో రానున్న రోజుల్లో భారీ వర్షాల వల్ల ఏ ఒక్కరికి ఇబ్బందులు తలెత్తకుండా పోలీస్ యంత్రాంగం ముందస్తు అప్రమత్తంగా ఉండాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ పోలీస్ అధికారులకు ఆదేశించారు. రానున్న వర్షాలు, నకిలీ విత్తనాల విక్రయాలపై తీసుకోవాల్సిన ముందస్తు చర్యలపై జిల్లా పోలీస్ అధికారులతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ...గత అనుభవాలను దృష్టిలో పెట్టుకొని గతంలో పడిన భారీ వర్షాలతో చెరువులు, కుంటల వద్ద నీటి ఉధృతి ప్రవహించడం ద్వారా దెబ్బ తిన్న వంతెనలు, చప్టలను సందర్శించడం, వరద ప్రభావం ఎంతవరకు వచ్చిందో పరిశీలించి స్థానిక ప్రజలతో మాట్లాడి ప్రమాదాల భారీన పడకుండా చర్యలు తీసుకోవాలన్నారు.ముంపు ప్రాంతాలు, లోతట్టు ప్రాంతాల ప్రజలకు తక్షణ సహాయం అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు.అదేవిధంగా వర్షాల వల్ల ఎక్కడా ట్రాఫిక్ జామ్ కాకుండా, నీరు నిల్వ ఉండకుండా మున్సిపల్, ఇతర విభాగాలతో సమన్వయం చేసుకుంటూ రోడ్లను క్లియర్ చేయాలని స్పష్టం చేశారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు రైతులకు నాణ్యమైన విత్తనాలు అందేలా పకడ్బంది చర్యలు తీసుకోవాలని, ఎవరైనా ప్రముఖ బ్రాండెడ్ కంపెనీల విత్తనాల పేరుతో నాసి రకం, నకిలీ విత్తనాలు అంటగట్టి రైతులను మోసం చేయాలని చూస్తే ఉపేక్షించేది లేదని అన్నారు. ముఖ్యంగారైతులు సైతం విత్తనాలు కొనుగోలు సమయంలో అప్రమత్తత పాటించాలన్నారు. తక్కువ ధరలకు తెలియని వ్యక్తుల నుండి కొనుగోలు చేసి మోసపోవద్దని అన్నారు. కొంతమంది దళారులు ముఠాలుగా ఏర్పడి, తక్కువ డబ్బుకు విత్తనాలు ఇస్తామని ఆశ చూపి రైతులను మోసం చేస్తారని, ఇటువంటి వారిపై గ్రామాల్లో సైతం నిఘా పెట్టామని తెలిపారు. నకిలీ విత్తనాలు అమ్మినట్లు తెలిస్తే వెంటనే మండల వ్యవసాయ శాఖ అధికారికి గాని స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. మార్కెట్ లో నకిలీ విత్తనాల విక్రయం జరుగకుండా టాస్క్ ఫోర్స్ బృందాల నిరంతరం పర్యవేక్షణ వుంటుందని తెలిపారు.

# పాఠశాల అభివృద్ధి పనులు వేగవంతం చేయాలి

### జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి చంద్రయ్య

అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, జూన్ 17:

కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాలలో చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి చంద్రయ్య తెలిపారు. బుధవారం జిల్లాలోని నస్పూర్ మండల కేంద్రంలో గల కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి అభివృద్ధి పనుల పురోగతిని పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ పి చంద్రయ్య మాట్లాడుతూ, అభివృద్ధి పనులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని, నాణ్యత ప్రమాణాలను ఖచ్చితంగా పాటించాలని తెలిపారు. విద్యార్థుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని నిర్లక్ష్యానికి తావు లేకుండా నిర్మాణ పనులు నిర్వహించాలని, నిర్మాణ సామగ్రి నాణ్యత, భద్రతా ప్రమాణాల విషయంలో ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. విద్యార్థులకు అందిస్తున్న వసతులు, విద్యా సదుపాయాలు, భోజనం తదితర అంశాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకుని క్రమశిక్షణతో చదివి ఉన్నత లక్ష్యాలను సాధించాలని విద్యార్థులకు సూచించారు. విద్యతో పాటు వ్యక్తిత్వ వికాసం, ఆరోగ్యం, పరిశుభ్రత పట్ల కూడా శ్రద్ధ చూపాలని సూచించారు. పాఠశాలలో విద్యార్థుల హాజరు నమోదు, అకడమిక్ రికార్డులు, ఇతర పరిపాలన రికార్డులను పరిశీలించి ఉపాధ్యాయులతో సమావేశమై విద్యార్థుల అభ్యాస స్థాయిలను నిరంతరం పర్యవేక్షించాలని తెలిపారు. ప్రతి విద్యార్థిపై ప్రత్యేక దృష్టి సారించి మెరుగైన ఫలితాలు సాధించేలా చర్యలు చేపట్టాలని సూచించారు. పాఠశాలలో పరిశుభ్రమైన వాతావరణం, క్రమశిక్షణ, నాణ్యమైన బోధనకు ప్రాధాన్యత ఇవ్వాలని ఆదేశించారు. వంటగది, స్టోర్ రూమ్, తరగతి గదులు, వసతి గదులు, ఇతర సౌకర్యాలను పరిశీలించి విద్యార్థినుల సంక్షేమం, భద్రతకు సంబంధించిన అంశాలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం ప్రత్యేక అధికారి, ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.



# సిఎంఆర్ఎఫ్,కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణి చేసిన ఇల్లందు నియోజక వర్గం శాసనసభ్యులు కోరం కనకయ్య.

అక్షర కలం / ఇల్లందు.



ఇల్లందు మున్సిపాలిటీ,మండలం కు చెందిన 47మంది సీఎంఆర్ లబ్ధిదారులకు 56 మంది కళ్యాణ లక్ష్మీ లబ్దిదారులకు 70 లక్షలకు పైగా ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య చేతుల మీదుగా చెక్కుల పంపిణీ కార్యక్రమం ఇల్లెందు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బుధవారం జరిగింది. ఇల్లందు తహసిల్దార్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య ముఖ్యఅతిథిగా హాజరై పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా శాసన సభ్యులు కోరం కనకయ్య మాట్లాడుతూ పేద,బడుగు బలహీన వర్గాల సంక్షేమమే ధ్యేయంగా సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. మన ప్రభుత్వం పేదలను దృష్టిలో ఉంచుకొని ఉచిత పథకాలను అమలు చేస్తుందన్నారు. ప్రతి పథకం ప్రజా ప్రభుత్వం ఉచితంగానే అందజేస్తుందని, ఎవరికి కూడా రూపాయి ఇవ్వవలసిన పని లేదని, ఆయన తెలిపారు. ప్రజా ప్రభుత్వం ఇస్తున్న ఉచిత బస్సు, సన్న బియ్యంనూతన రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇల్లు వంటి పథకాల పట్ల ప్రజలు ఆలోచన చేయాలని చర్చ పెట్టాలని అన్నారు. సీఎంఆర్ఎఫ్,కళ్యాణ లక్ష్మి చెక్కుల పట్ల ప్రజా ప్రభుత్వం ఆర్థికంగా ఇబ్బందుల్లో వైద్య నిమిత్తం తక్షణ సహాయంగా ప్రభుత్వం అందించేందుకు నిర్విరామంగా నిరంతరయంగా అందజేస్తుందన్నారు.

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేద ఇంట ఆడబిడ్డ పెళ్లికి అండగా నిలవాలని ఉద్దేశంతో అందజేసే కళ్యాణ లక్ష్మి చెక్కులు,ఆరోగ్యం బాగోలేక దావకానికి వెళ్లి వైద్య నిమిత్తం చేసిన ఖర్చులకు ముఖ్యమంత్రి సహాయ నిధి పేరిట అందజేసే సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని నిరంతరం ఉంటుందన్నారు. మండలం,మున్సిపాలిటీ కి చెందిన 47 మంది సీఎంఆర్ఎఫ్ లబ్ధిదారులకు 13,96,300 రూపాయల విలవగల చెక్కులను,56 మంది కళ్యాణ లక్ష్మీ లబ్ధిధారులకు 56,06,496 రూపాయల విలువ గల చెక్కులను లబ్ధిధారులకు అందజేసినట్లు ఆయన తెలిపారు. ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలను కాంగ్రెస్ పార్టీ క్రియాశీలక కార్యకర్తలు పథకాలను పొందిన లబ్దిదారులు ప్రజల్లోకి తీసుకెళ్లి కాంగ్రెస్ ప్రభుత్వానికి అండగా నిలవాలని తెలిపారు. రానున్న కాలంలో పేద మధ్యతరగతి ప్రజలకుతమ ప్రాంతాల అభివృద్ధితోపాటు అర్హులైన మధ్య తరగతుల వారికి ఎనక ముందైనా అందుతాయని, ఎవరు బాధపడాల్సిన అవసరం లేదని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో వారి వెంట ఇల్లందు మార్కెట్ కమిటి చైర్మెన్ బానోత్ రాంబాబు, ఇల్లందు పురపాలక చైర్ పర్సన్ దొడ్డా కిరణ్ మిత్ర డానెయల్, ఇల్లందు మున్సిపల్ వైస్ చైర్మన్ పిండేల రాజు, ఇల్లందు పట్టణం, మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొళ్ళ సూర్యం, మండల రాంమహేష్,దిశ కమిటి సభ్యురాలు బానోత్ శారద,సర్పంచుల సంఘం గౌరవ అధ్యక్షురాలు పాయం స్వాతి,సొసైటి డైరెక్టర్ కునుసోత్ రాము,జిల్లా కాంగ్రెస్ కమిటి సభ్యులు ఎట్టి హరిక్రిష్ణ,సర్పంచులు తాటి యశోద, మెచ్చా సాయమ్మ, వల్లా మంగమ్మ, బోడా కిషోర్,ఈసాల సురేష్,ఈసం బాలక్రిష్ణ,కౌన్సలర్స్ అజ్మీర వంశీ, చిల్లా విజయ భారతి, రాధ కమల్ కోరి, మెరుగు కార్తీక్, దండు సారయ్య, నీరుడు ఉపేంద్ర, ఉల్లింగ విజయలక్ష్మి,మహమ్మద్ జాఫర్, కొర్లపాటి కిరణ్, నాయకులు పూనెం సురేందర్, తాటి భిక్షం,పడిగ సంపత్,ఈసం నర్సింహ రావు,నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గోన్నారు.

# ప్రాధాన్యతా రంగాల రుణాల లక్ష్య సాధనకు బ్యాంకులు కృషి చేయాలి::

సంగారెడ్డి ప్రతినిధి,అక్షరకలం..



జిల్లాలో ప్రాధాన్యతా రంగాలకు రుణాల మంజూరును పెంచేందుకు బ్యాంకులు ప్రత్యేక దృష్టి సారించి లక్ష్య సాధనకు కృషి చేయాలని అదనపు కలెక్టర్ పాండు సూచించారు.బుధవారం కలెక్టరేట్లో మార్చి–2026 త్రైమాసికానికి సంబంధించిన జిల్లా సంప్రదింపుల కమిటీ (ఐజజ), జిల్లా స్థాయి సమీక్ష కమిటీ (ఀబ=జ) సమావేశం నిర్వహించారు. సమావేశానికి అదనపు కలెక్టర్ పాండు అధ్యక్షత వహించగా, జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ టి. సుధీర్ కుమార్ సమావేశాన్ని సమన్వయం చేశారు.ఈ సమావేశానికి ఆర్బీఐ అసిస్టెంట్ జనరల్ మేనేజర్ శ్రీనివాస్ వెన్న, నాబార్డ్ ఏజీఎం/డీడీఎం కృష్ణతేజ, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రీజనల్ హెడ్ శ్రీనివాస్, వివిధ శాఖల జిల్లా అధికారులు, అన్ని బ్యాంకుల కంట్రోలర్లు, ప్రతినిధులు హాజరయ్యారు.సమావేశంలో జిల్లా బ్యాంకింగ్ కార్యకలాపాలపై జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ సుధీర్ కుమార్ సమగ్ర నివేదికను సమర్పించారు. జిల్లాలో పంట రుణాల లక్ష్యం రూ.3,499.21 కోట్లకు గాను 90.66 శాతం, రిశ్రమల (మీఎీజు) రుణాలు, స్వయం సహాయక సంఘాల రుణాలు, తదితర రంగాల వారీగా నిర్దేశించిన లక్ష్యాలు, సాధించిన ప్రగతిపై సమావేశంలో సమీక్షించారు.

# సమాచార హక్కు చట్టాన్ని అత్యంత ప్రాధాన్యతతో అమలు చేయాలి

### అధికారులు సమాచార హక్కు చట్టంపై అవగాహన కలిగి ఉండాలి

### రాష్ట్ర ప్రధాన సమాచార కమిషనర్ డా, జి చంద్రశేఖర్ రెడ్డి

అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, జూన్ 17:

సమాచార హక్కు చట్టాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ నిర్లక్ష్యం చేయరాదని, ప్రభుత్వ శాఖలు అత్యంత ప్రాధాన్యతతో అమలు చేయాలని రాష్ట్ర ప్రధాన సమాచార కమిషనర్ డాక్టర్ జి చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు. బుధవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో రాష్ట్ర సమాచార కమిషనర్లు పివి శ్రీనివాసరావు, మొహ్సినా పర్వీన్, దేశాల భూపాల్, బోరెడ్డి అయోధ్యరెడ్డి, జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, డిసిపి ఎ భాస్కర్, జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి చంద్రయ్య, జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి రాములు, బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్ లతో కలిసి జిల్లా అధికారులకు సమాచార హక్కు చట్టం--2005 (ఆర్టిఐ ఏసిటి--2005) సమర్థవంతమైన అమలు, ప్రజలకు సమాచారాన్ని సకాలంలో అందించడం, చట్టంలోని నిబంధనలను ఖచ్చితంగా పాటించడం వంటి అంశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన సమాచార కమిషనర్ జి చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ, ప్రజలకు సమాచారాన్ని పారదర్శకంగా, జవాబుదారీతనంతో అందించడం ప్రతి ప్రభుత్వ అధికారి బాధ్యత అని, సమాచార హక్కు చట్టం లక్ష్యాలను సాధించేందుకు అధికారులు చట్ట నిబంధనలను ఖచ్చితంగా అమలు చేయాలని తెలిపారు. సమాచార హక్కు చట్టం ప్రజాస్వామ్య వ్యవస్థలో పారదర్శకత, జవాబుదారీతనాన్ని పెంపొందించే శక్తివంతమైన సాధనమని, చట్టం ప్రకారం 30 రోజులలోపు సమాచారం ఇవ్వాలని, గడువు దాటితే సమాచారాన్ని ఉచితంగా అందించాల్సి ఉంటుందని తెలిపారు. సమావేశంలో జిల్లాలోని అన్ని శాఖల ప్రథమ అప్పీళ్ల అధికారులకు (ఫస్ట్ అప్పెలెట్ అథోరిటీస్), ప్రజా సమాచార అధికారులకు (పిఎల్ఓఎస్), సహాయ ప్రజా సమాచార అధికారులకు (ఎపిఎల్ఓఎస్) సమాచార హక్కు చట్టం--2005 లోని ముఖ్యమైన నిబంధనలు, దరఖాస్తుల పరిష్కారానికి సంబంధించిన కాలపరిమితులు, అప్పీళ్ల నిర్వహణ, సమాచారాన్ని అందించడంలో పాటించాల్సిన విధివిధానాలపై అవగాహన కల్పించారు. ప్రతి అధికారి సమాచార హక్కు చట్టంలోని అన్ని నిబంధనలను పూర్తిగా తెలుసుకోవాలని, అందిన ప్రతి దరఖాస్తును సకాలంలో పరిష్కరించాలని, సమాచార హక్కు చట్టాన్ని ఎప్పటికీ నిర్లక్ష్యం చేయరాదని, అత్యున్నత ప్రాధాన్యతతో అమలు చేయాలని తెలిపారు. కమిషన్ ముందు అప్పీళ్ళ పరిష్కార సమయంలో ప్రజా సమాచార అధికారులు (పిఎల్ఓఎస్) తప్పనిసరిగా హాజరు కావాలని తెలిపారు. జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రధాన సమాచార కమిషనర్ అందించిన సలహాలు, సూచనలు జిల్లాలోని అన్ని శాఖల అధికారులు తప్పనిసరిగా అమలు చేయాలని ఆదేశించారు. సమాచార హక్కు చట్టం అమలులో మరింత సమర్థవంతంగా పని చేసి ప్రజలకు సత్వర సేవలు అందించాలని అధికారులకు సూచించారు. అనంతరం జిల్లాలోని పెండింగ్ లో ఉన్న అప్పీళ్ళ దరఖాస్తులను ప్రభుత్వ శాఖల వారీగా పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాసరావు, జిల్లా అధికారులు, వివిధ శాఖల ప్రజా సమాచార అధికారులు, మొదటి అప్పీలేట్ అథారిటీలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



అక్షరకలం
తెలుగు దినపత్రిక

సంపాదకీయం...

# ఎరువులు, విత్తనాలపై భరోసా ఏదీ ?

ఉభయ తెలుగు రాష్ట్రాల్లో నైరుతి ప్రవేశించినా ఇప్పటికీ ఆశించిన వర్షాలు పడడం లేదు. రైతులు ఖరీఫ్‌కు సన్నద్ధం అవుతున్నా, అప్పుడే తొందరపడవద్దని, విత్తనాలు వేసుకోవద్దని వ్యవసాయాధికారులు హెచ్చరి స్తున్నారు. మరోవైపు సన్నరకాలను, డిమాండ్ ఉన్న వంగడాలనే వేయాలని తెలంగాణ ప్రభుత్వం తాజాగా సూచించింది. నిజానికి ఏ పంటలు వేయాలో రైతులకు సూచించి, అందుకు అనుగుణంగా ఎరువులు, విత్తనాలను సరఫరా చేసే విధానం అవంబించి ఉంటే ఇవాళ వ్యవసాయ సంక్షోభం ఉండేది కాదు. ఏ భూములు ఏ పంటలకు అనువో ఇన్నేళ్లయినా గుర్తించి, రైతులను వ్యవసాయానికి అనుగుణంగా సన్నదం చేయడంలో తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాలు విఫలం అవుతున్నాయి. మరోవైపు ఎల్‌నినో భయ పెడుతున్న వేళ రైతులకు తగిన సూచనలు, సలహాలు చేయడం లేదు. ప్రణాళికలు సిద్ధం చేయడం లేదు. అందుకే ప్రభుత్వ నిర్లక్ష్యానికి ఏటా రైతులు బలవుతున్నారు. నీటి లభ్యత, భూముల వివరాల ఆధారంగా పంటలు పండించే పద్ధతి కానరావడం లేదు. రైతులు కూడా తమకు తెలిసిన వరిని పండిస్తున్నారు. డిమాండ్ ఉన్న పంటలు పండించి, ఆర్థికంగా ఎదగడం లేదు. కాగా ఈ ఏడాది సాధారణ వర్షపాతం కంటే తక్కువ నమోదవుతుందని ఐఎండి. అంచనా వేసింది. ఎల్‌నినో రాష్ట్రంపై ప్రభావం చూపుతుందని రెండు రాష్ట్రాల ప్రభుత్వాలు వెల్లడించాయి. అందుకు తగ్గ ప్రణాళికలతో సన్నద్ధం కావాలని ఆదేశించినా., అదేమిటో రైతులకు బోధపడడం లేదు. రాష్ట్రంలో అత్యధికంగా వ్యవసాయం సాగేది ఖరీఫ్‌లోనే. నిరుడు పంటల సరళిలో మార్పులు చోటు చేసుకున్నప్పటికీ మొత్తంగా విస్తీర్ణ పరంగా సాధారణ సాగు నమోదైంది. అయితే వర్షాభావం, అకాల, భారీ వర్షాలు, తుపాన్లతో పంట నష్టాలు సంభవించి అన్నదాతలను ఆర్థికంగా నష్టపరిచాయి. కీలక సమయంలో వర్షాల్లేక కొన్ని ప్రాంతాల్లో పంట నష్టం వాటిల్లింది. ఖరీఫ్‌లో డ్రై స్పెల్ వందల మండలాలల్లో తిష్ట వేసినా ప్రభుత్వం కేవలం పెద్దగా పట్టించుకోలేదు. ఎపిలో రబీలో దుర్భిక్ష పరిస్థితులు విస్తరించగా 51మండలాల్లో కరువును ప్రకటించి చేతులు దులుపుకుంది. ప్రకటించిన మండలాల్లో కూడా రైతులకు ఎలాంటి ప్రత్యేక సహాయమూ చేయలేదు. ఇంకో వైపు ఖరీఫ్, రబీ రెండు సీజన్లలో రైతులకు ఏ పంటకూ ధర రాక, ధర ఇప్పించేందుకు ప్రభుత్వం తగిన చర్యలు చేపట్టక రైతులు నష్టాలను చవిచూశారు. కేంద్రం కూడా ఒక పద్దతి ప్రకటించడం లేదు. ఎల్‌నినోతో ఏ పంటలు వేసుకోవాలో, దేనికి మద్దతు ఇస్తరో తెలియడం లేదు. తెలంగాణలో మక్కజొన్న, జొన్న పంటలు వేసిన రైతులు తీవ్రంగా నష్టపోయారు. వాటికి గిట్టుబాటు ధరలు లేక తల్లడిల్లారు. పంటలు కొనుగోలు చేయడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలం అయ్యింది. ఖరీఫ్ ముంచుకొస్తున్నా, నేటికీ సక్రమంగా ధాన్యం సేకరణ జరగలేదు. ఇకపోతే ఈఖరీఫ్‌లో సేద్యానికి రైతులకు అత్యవసరంగా కావాల్సినవి నాణ్యమైన విత్తనాలు,ఎరువులు, క్రిమిసంహారక మందులు, పెట్టుబడులు. రైతులకు అవసరమైన మొత్తం విత్తనాల్లో ప్రభుత్వం రాయితీపై అందించేవి 30 శాతమే. అవీ కొన్ని పంటలకే పరిమితం. ఎపిలో వేరుశనగ విత్తనాల పంపిణీ ఏర్పాట్లు ఆలస్యమయ్యాయి. వరి, కందులు, ఇతర అపరాలూ అంతే. పచ్చిరొట్ట పంట విత్తనాలిస్తున్నామంటున్నా బహిరంగ మార్కెట్ ధరలే రాయితీ విత్తనాలకూ నిర్ణయించారు. రాయితీ విత్తనాల పంపిణీ యావత్తూ అదే తీరు. సీజన్ ప్రారంభా నికి ముందు నుంచీ కేంద్రం ఆదేశాలతో యూరియా, డిఎపి వాడకాన్ని తగ్గించేందుకు ప్రభుత్వం ప్రత్యేక యాప్‌లని, కార్డులని, పైలెట్ ప్రాజెక్టులని ప్రహసనం లేవనెత్తి రైతుల్లో, ముఖ్యంగా కౌలు రైతుల్లో గుబులు రేపింది. నిరుడు ప్రభుత్వ ముందుచూపు లేక యూరియా దొరక్క రైతులు ఇబ్బంది పడగా, ఆ పరిస్థితులే ఇం కా కొనసాగుతున్నాయి. నకిలీ, కల్తీ, అనుమతుల్లేని పత్తి విత్తనాల బెడద ఉండనే ఉంది. కేంద్రం పెంచిన డీజిల్, పెట్రోలు ధరలు, ఎరువుల ధరలు రైతాంగాన్ని కుంగదీస్తున్నాయి. తొలకరి సంకేతాలతో రైతన్నలు సాగుకు సిద్ధమయ్యేందుకు కావాల్సిన పెట్టుబడులు సమకూర్చుడంపై ప్రభుత్వంలో నెలకొన్న స్తబ్ధత ఆందోళన కలిగిస్తుంది. ఎపిలో కౌలు రైతులకు రెండేళ్లల్లో ఒక్క రూపాయి ఇవ్వలేదు. ఈసారైనా ఇస్తారో లేదో తెలీదు. కౌలు రైతులకు గుర్తింపు కార్డుల ఊసే లేదు. నిరుడు అక్టోబర్‌లో మొంథా తుపాన్ రాగా నేటికీ రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ ఇవ్వలేదు. పంటల బీమా సొమ్ము లేదు. కరువు మండలాల్లో రైతులకు పరిహారం లేదు. రెండేళ్లల్లో రైతులకు సున్నా వడ్డీ రూపాయి కూడా విడుదల చేయలేదు. వార్షిక రుణ ప్రణాళిక లక్ష్యాలు పుస్తకాలకే పరిమితం అయ్యింది. ప్రాజెక్టుల కింద నీటి విడుదలకు షెడ్యూల్ ఇచ్చినా ఎల్‌నినో, వర్షాభావాలను పరిగణనలోకి తీసుకోవాలి. సేద్యం సజావుగా సాగాలంటే రైతుల అవసరాలన్నింటినీ తీర్చేందుకు ప్రభుత్వంలో చిత్తశుద్ధి, ముందుచూపు, సన్నద్ధత అవసరం. ఇకపోతే తెలంగాణలో ప్రభుత్వం తీరు సక్రమంగా కనిపించడం లేదు. దేశీయంగానే కాకుండా అంతర్జాతీయ మార్కెట్‌లోనూ డిమాండ్ ఉన్న 8 రకాల మేలైన వరి వంగడాలనే సాగు చేసేలా రైతులను ప్రభుత్వం ప్రోత్సహించాలని వ్యవసాయ విశ్వవిద్యాలయ ఆచార్యులు, శాస్త్రవేత్తలు సూచించారు. ఇందుకోసం రాష్ట్రవ్యాప్తంగా అవగాహన సదస్సులను నిర్వహించాలన్నారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అధ్యక్షతన జరిగిన క్యాబినెట్ సబ్‌కమిటీ ఎనిమిది రకాల వంగడాలను సాగు చేయించేలా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని శాస్త్రవేత్తలు మంత్రులకు సూచించారు. ఈ వంగడాలకు మార్కెట్‌లో ఉన్న డిమాండ్ వల్ల ప్రభుత్వ మద్దతు ధర కంటే చాలా ఎక్కువ ధర లభించే అవకాశం ఉందన్నారు. ముఖ్యంగా అమెరికా, ఆస్ట్రేలియా, యూర్‌పలలో ఈ బియ్యానికి విపరీతమైన ఆదరణ ఉందని, వీటికి విత్తనాల కొరత కూడా లేదని వివరించారు. అంతర్జాతీయ మార్కెట్ ధరల్లో వచ్చే ఒడిదొడుకుల నుంచి రైతులకు రక్షణ లభించాలన్నా ఈ 8 రకాల సాగు ఒక్కటే మార్గమని తెలిపారు. రాష్ట్రంలో సాగవుతున్న అన్నిరకాల సన్న బియ్యానికి మార్కెట్‌లో ఆదరణ లభించడం లేదని, కొన్నిరకాల ధాన్యాన్ని మిల్లింగ్ చేస్తున్నప్పుడు నూకలు ఎక్కువగా వస్తున్నాయని పౌర సరఫరాల శాఖ అధికారులు మంత్రులకు వివరించారు. డిమాండ్ లేని రకాల సాగును క్రమంగా తగ్గించి, ఎగుమతులకు ఉపయోగపడే నిర్దిష్ట రకాలనే ప్రోత్సహించాలని అభిప్రాయపడ్డారు. అయితే ఇది క్షేత్రస్థాయిలో రైతులకు చేరాలి. వారికి సక్రమంగా విత్తనాలు సరఫరాచేసి, అవే పంటలు పండించేలా ప్రోత్సహించేందుకు నడుం బిగించాలి. అప్పుడే సత్ఫలితాలు సాధించగలం.



# ఇందిరమ్మ రాజ్యంలో పేదల సొంతింటి కల నెరవేరుస్తున్నాం..

### “గత బీఆర్ఎస్ ప్రభుత్వ కాలంలో ఏనాడు పేదల సంక్షేమాన్ని పట్టించుకోలేదు”

### రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్.

**జగిత్యాల జూన్ 17 (అక్షర కలం)**

ఇందిరమ్మ రాజ్యంలో పేద ప్రజల స్వంతింటి కల నెరవేర్చుతున్నామని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. బుధవారం జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం కొండాపూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు.కొండాపూర్ గ్రామానికి మంజూరైన ఇందిరమ్మ ఇళ్లలో 9 ఇళ్ల పూర్తి కాగా బుధవారం గృహ ప్రవేశాలు నిర్వహించారు. గృహప్రవేశ వేడుకలకు హాజరైన మంత్రి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వ కాలంలో ఏనాడు పేదల సంక్షేమాన్ని



పట్టించుకోలేదని అన్నారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంతో రాష్ట్రంలోని పేద ప్రజల సొంతింటి కలను నిజం చేస్తూ ముందుకు సాగుతున్నామని మంత్రి తెలిపారు. బీఆర్ఎస్ పాలనలో ఒక డబుల్ బెడ్ రూమ్ ఇంటి నిర్మాణం చేయలేదని మంత్రి అన్నారు. ధర్మపురి నియోజకవర్గాన్ని నియంతల ఏలిన కొప్పుల ఈశ్వర్ ఏనాడైనా ఒక గ్రామంలో ప్రభుత్వం తరఫున నిర్మించిన గృహప్రవేశంలో పాల్గొన్నారా అని ప్రశ్నించారు. పేదల కోసం నిర్మిస్తున్న ఇళ్లపై సైతం బీఆర్ఎస్ నాయకులు విషం కక్కుతున్నారని మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు.ప్రజా ప్రతినిధిగా గృహప్రవేశ వేడుకల్లో పాల్గొనడం సంతోషంగా ఉందని మంత్రి లక్ష్మణ్ కుమార్ అన్నారు. ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారులకు ప్రభుత్వం నేరుగా వారి ఖాతాల్లో డబ్బులు జమ చేస్తుందని మంత్రి తెలిపారు. అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి రానున్న రోజుల్లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా కొండాపూర్ ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటుచేసిన సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు.

## ఆర్టీఏ అధికారుల స్పెషల్ డ్రైవ్

### రెండు స్కూల్ బస్సులో సీజ్



**జగిత్యాల జూన్ 17 (అక్షర కలం)**

పాఠశాలలు పునః ప్రారంభమైన నేపథ్యంలో విద్యార్థుల భద్రత దృష్ట్యా జగిత్యాల జిల్లా రవాణా శాఖ అధికారులు బుధవారం స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లా వ్యాప్తంగా పలు ప్రాంతాల్లో ఆర్టీఏ అధికారులు ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. స్కూల్ బస్సులు, స్కూల్ ఆటోలను క్షుణ్ణంగా పరిశీలించారు. బస్సుల ఫిట్‌నెస్, ఇన్సూరెన్స్, పొల్యూషన్, డ్రైవర్ల లైసెన్స్, , ఎమర్జెన్సీ డోర్ వంటి భద్రతా ప్రమాణాలను తనిఖీ చేశారు. విద్యార్థుల భద్రత విషయంలో రాజీ లేదు. నిబంధనలు పాటించని స్కూల్ బస్సులు, ఆటోలపై కఠినమైన చర్యలు తీసుకుంటాం. పరిమితికి మించి పిల్లలను ఎక్కించుకోవద్దు. ఫిట్‌నెస్ లేని వాహనాలు నడపవద్దు” అని రవాణా శాఖ అధికారులు స్పష్టం చేశారు. ఆటోలో పరిమితికి మించిన విద్యార్థులను తీసుకెళుతున్న పలువురికి జరిమానాలు విధించి...రెండు స్కూల్ బస్సులో సీజ్ చేశారు... నిబంధనలు పాటించని వాహనాల పై కఠినమైన చర్యలు తీసుకుంటామని అధికారులు పేర్కొన్నారు...ప్రతి నెలా ఇలాంటి తనిఖీలు కొనసాగుతాయని, తల్లిదండ్రులు కూడా తమ పిల్లలు వెళ్లే వాహనాల భద్రతను గమనించాలని సూచించారు. ఈ స్పెషల్ డ్రైవ్ లో ఆర్టీఏ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## వైబ్ క్రాఫ్ట్ డిజిటల్ మార్కెటింగ్ కార్యాలయ ప్రారంభోత్సవంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న వంగ రాజేశ్వర్ రెడ్డి

**అక్షర కలం సిద్దిపేట జూన్ 17:**

సిద్దిపేట పట్టణం 16వ వార్డులో నూతనంగా ఏర్పాటు చేసిన వైబ్ క్రాఫ్ట్ డిజిటల్ మార్కెటింగ్ కార్యాలయం ప్రారంభోత్సవ కార్యక్రమంలో వంగ రాజేశ్వర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, డిజిటల్ రంగం నేటి





యువతకు ఉపాధి, వ్యాపార అవకాశాలకు వేదికగా నిలుస్తోందని పేర్కొన్నారు. సిద్దిపేటలో ఇటువంటి వినూత్న సంస్థలు ఏర్పాటు కావడం పట్టణ అభివృద్ధికి దోహదపడటంతో పాటు యువతకు కొత్త అవకాశాలను అందిస్తాయని అన్నారు.వైబ్ క్రాఫ్ట్ డిజిటల్ మార్కెటింగ్ సంస్థ నిర్వాహకులకు అభినందనలు తెలియజేస్తూ, సంస్థ మరింత అభివృద్ధి చెంది ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. వ్యాపార రంగంలో విశేష విజయాలు సాధించి, మరెంతో మందికి ఉపాధి అవకాశాలు కల్పించాలని శుభాకాంక్షలు తెలిపారు.

## వైవిధ్య పంటల వైపు అడుగులు వేయాలి

### ఎల్ నినో ప్రభావం పై రైతులకు అవగాహన కార్యక్రమం

### మండల వ్యవసాయ అధికారి వి. గీత



**అక్షర కలం సిద్దిపేట జూన్ 17:**

ఈ రోజు ఘనపూర్ గ్రామంలోఎల్ నినో ప్రభావం పై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఎల్ నినో ప్రభావం వల్ల ఈ ఏడాది సాధారణం కంటే తక్కువ వర్షపాతం, అధిక ఉష్ణోగ్రతలు మరియు వర్షాల ఆలస్యం జరిగే అవకాశం ఉన్నందున రైతులు ముందస్తు ప్రణాళికతో వ్యవసాయం చేపట్టాలనీ చెప్పడం జరిగింది.వరి సాగుపైనే ఆధారపడకుండా పంటల వైవిధ్యీకరణను పాటించాలని చెప్పడం జరిగింది.కందులు, పెసర్లు, మినుములు, జొన్నలు, సజ్జలు, నువ్వులు వంటి తక్కువ నీటి అవసరం ఉన్న పంటలను సాగు చేయడం మంచిది. వర్షాలు ఆలస్యమైనా లేదా తక్కువగా కురిసినా తట్టుకునే స్వల్పకాలిక పంట రకాలను ఎంపిక చేసుకోవాలి. దీంతో వాతావరణ మార్పుల వల్ల కలిగే నష్టాలను తగ్గించుకొని ఆదాయ భద్రతను పొందవచ్చు.భూమిలో తగినంత తేమ ఉన్నపుడే విత్తనాలు విత్తుకోవాలి.వ్యవసాయ శాఖ రూపొందించిన ఎల్ నినో అవగాహన కరపత్రాలను రైతులకు పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్,ఉప సర్పంచ్,వార్డు మెంబర్లు, వ్యవసాయ విస్తరణ అధికారి బి. ప్రవళిక మరియు గ్రామ రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## కృత్రిమ మేధస్సు తో సాగు రంగానికి ఉజ్వల భవిష్యత్తు

**ములుగు, అక్షరకలం జూన్ 2026**



కృత్రిమ మేధస్సు తో సాగు రంగానికి ఉజ్వల భవిష్యత్తు ఉండనుందని శ్రీ కొండ లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సర్ డాక్టర్ దండా రాజి రెడ్డి అన్నారు. న్యూ ఢిల్లీ లోని ×ూాూ= అధ్వర్యంలో జస్ట్ అగ్రికల్చర్ సౌజన్యం తో జరిగిన ఆగ్రో విజన్ 2.0 అనే అంశంపై రెండు వారాల అంతర్జాతీయ శిక్షణా కార్యక్రమానికి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కృత్రిమ మేధా ఆధారిత సాగు, సాంకేతికత, స్మార్ట్ నైపుణ్యాలు ప్రస్తుతం లాభ సాటి సాగుకు అత్యవసరమని ఆయన అన్నారు. వ్యవసాయం మానవజాతి పురాతన శాస్త్రం అయినప్పటికీ, నేడు ఇది అత్యంత పెద్ద మార్పును ఎదుర్కొంటోంది. కృత్రిమ మేధస్సు (ూ×) రైతులను భర్తీ చేయడం కాదు, వారిని శక్తివంతం చేయడం, వర్షపాతం అంచనా, పంట వ్యాధుల నిర్ధారణ, ఎరువుల వినియోగం వంటి అంశాల్లో ూ× రైతులకు తోడ్పడుతుంది. స్మార్ట్ స్కిల్స్ విప్లవం యంత్రాలకే పరిమితం కాదు; యువతను శిక్షణ ఇవ్వడం, ఎక్స్‌టెన్షన్ అధికారులు, సాగును తీర్చిదిద్దడం ద్వారా స్థిరమైన అభివృద్ధి సాధ్యమవుతుంది అని ఆయన తెలిపారు. ఏరోపోనిక్స్, ప్రెసిషన్ ఇరిగేషన్, డ్రోన్లు, బయోచార్ వంటి సాంకేతికతలు వ్యవసాయాన్ని కొత్త దిశలో తీసుకెళ్తున్నాయి.

## బూత్ లెవెల్ సమావేశానికి హాజరైన కేటీఆర్ ను స్వాగతించి సన్మానించిన దిండిగల రాజేందర్.


**అక్షర కలం / ఇల్లెందు.**

ఖమ్మం జిల్లా పాలేరు నియోజకవర్గం బి ఆర్ఎస్ పార్టీ పక్షాన ఎన్నికల కమిషన్ చేపట్టిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ బూత్ లెవెల్ ఏజెంట్లుగా నియమింపబడిన నాయకులకు, త్వరలో బిఆర్ఎస్ పార్టీ చేపట్టనున్న డిజిటల్ సభ్యత్వ నమోదుకు నియమింపబడిన బూత్ లెవెల్ నాయకుల సమావేశం ఖమ్మం రూరల్ మండలంలో బుధవారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంకు బిఆర్ఎస్ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షులు మాజీ మంత్రివర్యులు టీ. రామారావు ముఖ్య అతిధిగా హాజరు కాగా ఉమ్మడి ఖమ్మం జిల్లా టిఆర్ఎస్ మాజీ అధ్యక్షులు, బి ఆర్ ఎస్ పార్టీ వ్యవస్థాపక సభ్యులు దిండిగాల రాజేందర్ బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రివర్యులను హెలిప్యాడ్ దగ్గర స్వాగతం పలికి శాలువా కప్పి ఆహ్వానము పలికారు. ఈ సందర్భంగా దిండి గల రాజేందర్ తో కేటీఆర్ జిల్లా, నియోజకవర్గ పార్టీ పరిస్థితుల పై ఆరా తీశారు.ఈ కార్యక్రమంలో దిండిగాల వెంట టీబీజెకేఎస్ కార్మిక సంఘం ఉపాధ్యక్షులు జాఫర్, ఇల్లందు మండల నాయకులు మూలగుండ్ల ఉపేందర్ రావు, ఇల్లెందు పట్టణ యువజన నాయకులు లలిత్ కుమార్ పాసి, మునిగంటి శివ తదితరులు పాల్గొన్నారు.



అక్షరకలం
తెలుగు దినపత్రిక

ఆట





# వైభవ్ సూర్యవంశీ అద్భుత బాలుడు

పీఎల్ 2026లో వైభవ్ సూర్యవంశీ ఆకాశమే హద్దుగా చెలరేగాడు. అందరినీ తనవైపు తిప్పుకున్నాడు. ఆరెంజ్ క్యాప్ హోల్డర్‌గా నిలిచాడు. అత్యధిక సిక్సర్లు కూడా బాదాడు. త్వరలోనే టీమిండియా తరపున అరంగేట్రం కూడా చేయనున్నాడు. ప్రస్తుతం అతడి పేరు దేశంలో మార్మోగుతుంది. ఈ క్రమంలో దక్షిణాఫ్రికా దిగ్గజ పేసర్ డేల్ స్టెయిన్ వైభవ్ సూర్యవంశీపై సంచలన కామెంట్స్ చేశాడు. సూర్యవంశీ కెరీర్ ముగిసే సమయానికి ఆ ఇద్దరి రికార్డులను బద్దలు కొడతాడంటూ కామెంట్స్ చేశాడు. దక్షిణాఫ్రికా టీ20 లీగ్ ( సీజన్ 5 ప్రచారంలో భాగంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో స్టెయిన్ మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. దక్షిణాఫ్రికాలో వైభవ్ సూర్యవంశీ స్థాయిని అందుకోగల యువ ఆటగాళ్లు ఎవరైనా ఉన్నారా? అని ప్రశ్నించగా, స్టెయిన్ చాలా స్పష్టమైన సమాధానం ఇచ్చారు. "వైభవ్ సూర్యవంశీ ఒక ప్రత్యేకమైన కేటగిరీ.

# కేన్ రిటైర్మెంట్‌పై కోహ్లీ ఎమోషనల్ పోస్ట్

న్యూజిలాండ్ దిగ్గజ బ్యాటర్ కేన్ విలియమ్సన్ అంతర్జాతీయ క్రికెట్‌కు హఠాత్తుగా రిటైర్మెంట్ ప్రకటించిన నేపథ్యంలో, టీమిండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ సోషల్ మీడియా వేదికగా ఎమోషనల్ పోస్ట్ పెట్టాడు. అండర్-19 రోజుల నుంచి తమ మధ్య ఉన్న ప్రత్యర్థిత్వం కాలక్రమేణా గొప్ప స్నేహంగా ఎలా మారిందో కోహ్లీ గుర్తుచేసుకున్నాడు. మైదానంలోనే కాకుండా వ్యక్తిగత జీవితంపై ఇద్దరూ పంచుకున్న ఆలోచనలు ఎప్పటికీ ప్రత్యేక జ్ఞాపకాలుగా ఉంటాయని పేర్కొన్నాడు. నీ జీవితం ఇప్పుడే మొదలైంది మిత్రమా అంటూ కేన్‌కు శుభాకాంక్షలు తెలిపాడు. ప్రపంచ క్రికెట్‌లో ఫ్యాబ్-4లో ఒకడిగా పేరు పొందిన న్యూజిలాండ్ స్టార్ ప్లేయర్ కేన్ విలియమ్సన్ అనూహ్యంగా అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు పలికాడు. ఓ పక్క ఇంగ్లాండ్‌తో టెస్ట్ సిరీస్ కోసం ఇంగ్లీష్ గడ్డపై పర్యటనలో ఉన్న కేన్.. అనూహ్యంగా ఆటకు వీడ్కోలు పలికాడు. రెండో టెస్టు ప్రారంభానికి ముందు అతడు ఈ నిర్ణయం తీసుకున్నాడు. దీంతో క్రికెట్ ప్రపంచాన్ని ఒక్కసారిగా ఆశ్చర్యపరిచాడు. అయితే ఈ నిర్ణయంపై టీమిండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ స్పందించాడు. రిటైర్మెంట్ ప్రకటన తర్వాత కేన్ విలియమ్సన్‌కు శుభాకాంక్షలు చెబుతూ ఎక్స్‌లో పోస్ట్ పెట్టాడు. అతడితో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకుంటూ భావోద్వేగానికి గురయ్యాడు. "ప్రత్యర్థులుగా ప్రారంభమైన మన ప్రయాణం.. కాలక్రమేణా స్నేహంగా మారింది. ఎన్నో ఏళ్లుగా నీ ఆటను చూస్తూ.. నీతో పోటీ పడటం గొప్ప అనుభవంగా భావిస్తున్నా. అంతకంటే ఎక్కువగా క్రికెట్‌తో పాటు వ్యక్తిగత జీవితంపై మనం పంచుకున్న ఆలోచనలు విలువైనవిగా అనిపిస్తాయి. మనమిద్దరం కలిసి మాట్లాడుకున్న క్షణాలు నాకు ప్రత్యేక జ్ఞాపకంగా నిలుస్తాయి. నీ జీవితంలో అంతా మంచే జరగాలని కోరుకుంటున్నా. క్రికెట్ కోసం నీ సర్వస్వాన్ని ధారపోశావు. ఇప్పుడు ఆ విజయాలను ఆస్వాదించే సమయం వచ్చింది. నీ జీవితం ఇప్పుడే మొదలైంది మిత్రమా" అని విరాట్ కోహ్లీ సోషల్ మీడియాలో పోస్టు పెట్టాడు. కాగా విరాట్ కోహ్లీ, కేన్ విలియమ్సన్ మధ్య చక్కటి అనుబంధం ఉంది. అండర్-19 ప్రపంచకప్‌లో వీరిద్దరూ ఒకేసారి వారి వారి అంతర్జాతీయ జట్ల తరపున ఆడారు. పోటీపడి మరీ పరుగులు సాధించారు. క్లాస్ ఆటతో ప్రత్యేక ఫ్యాన్ బేస్ ఏర్పరచుకున్న వీరిద్దరూ.. ఫ్యాబ్ 4లో ఆస్ట్రేలియా స్టార్ స్టీవ్ స్మిత్, ఇంగ్లాండ్‌కు చెందిన జో రూట్‌తో పాటు చోటు సాధించారు. అయితే వీరిలో అందరికంటే ముందే కేన్ విలియమ్సన్.. అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు పలికాడు. కేన్ విలియమ్సన్ తన కెరీర్‌లో 110 టెస్టులాడి 9,515 పరుగులు, 175 వన్డేల్లో 7,256 పరుగులు, 93 టీ20ల్లో 2,575 పరుగులు పరుగులు చేశాడు. 40 టెస్టులు, 91 వన్డేలు, 75 టీ20ల్లో న్యూజిలాండ్‌కు కెప్టెన్‌గా వ్యవహరించాడు.





అక్షరకలం
తెలుగు దినపత్రిక

సినిమా
CINEMA




# ఓటీటిలోకి వచ్చిన దృశ్యం-3

**మలయాళ చిత్ర పరిశ్రమలో సూపర్ స్టార్ మోహన్ లాల్, సంచలన దర్శకుడు జీతూ జోసెఫ్ కాంబినేషన్‌లో వచ్చిన 'దృశ్యం' సిరీస్‌కు ఉన్న క్రేజ్ గురించి ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. ఇప్పటికే వచ్చిన రెండు భాగాలు దేశవ్యాప్తంగా సంచలన విజయం సాధించగా.. ఇటీవల విడుదలైన మోస్ట్ అవైటెడ్ సీక్వెల్ 'దృశ్యం 3' కూడా బాక్సాఫీస్ వద్ద భారీ వసూళ్లను రాబట్టింది. అయితే థియేటర్లలో ప్రేక్షకులను ఆకట్టుకున్న ఈ క్రైమ్ సస్పెన్స్ థ్రిల్లర్, విడుదలైన నెలలోపే ఇప్పుడు డిజిటల్ ప్లాట్‌ఫామ్‌పై అలరించేందుకు సిద్ధమైంది. ఈ సినిమా డిజిటల్ స్ట్రీమింగ్ హక్కులను ప్రముఖ ఓటీటీ సంస్థ అమెజాన్ ప్రైమ్ వీడియో భారీ ధరకు కైవసం చేసుకుంది.**


తాజా సమాచారం ప్రకారం, ఈ చిత్రం జూన్ 18 నుంచి ప్రైమ్ వీడియోలో స్ట్రీమింగ్ కానున్నట్లు అధికారికంగా ప్రకటించారు. అయితే మలయాళంలో బ్లాక్‌బస్టర్ హిట్‌గా నిలిచిన ఈ చిత్రం, తెలుగు బాక్సాఫీస్ వద్ద మాత్రం ఆశించిన స్థాయిలో రాణించలేకపోయింది. ప్రస్తుతానికి ఈ సినిమా కేవలం మలయాళం భాషలోనే స్ట్రీమింగ్ కానున్నట్లు తెలుస్తోంది. తెలుగుతో పాటు ఇతర దక్షిణాది భాషల డబ్బింగ్ వెర్షన్ల విడుదలపై ఓటీటీ సంస్థ నుంచి ఇంకా స్పష్టత రావాల్సి ఉంది.

# 80 ఏళ్ల వయసులోనూ అమితాబ్ సరికొత్త రికార్డు

వయసు కేవలం ఓ సంఖ్య మాత్రమే.. పనిపై ఆసక్తి ఉంటే అలుపనేదే రాదని మరోసారి నిరూపించారు బాలీవుడ్ దిగ్గజ నటుడు అమితాబ్ బచ్చన్. ఎనభై ఏళ్లు దాటినా కుర్ర హీరోలకు ఏమాత్రం తీసిపోని ఎనర్జీతో ఒకేరోజు ఏకంగా 12 లఘు చిత్రాల షూటింగ్ పూర్తిచేసి అందరినీ అవాక్కయ్యేలా చేశారు. ఈ విషయాన్ని ఆయన తన బ్లాగ్ పోస్ట్‌లో వెల్లడించారు. 'పని అంటే పనే.. ఈ రోజు 12 లఘు చిత్రాల షూటింగ్, 2 స్టిల్ షూట్‌లు పూర్తయ్యాయి. ఆ పనులన్నీ సాగుతూనే ఉంటాయి. కానీ, మీతో ఈ విషయాలు పంచుకోవడం ఆగదు' అని ఆయన బ్లాగ్‌లో రాసుకొచ్చారు. 'శ్రద్ధగా అధ్యయనం చేయడం.. పరిస్థితులకు రాజీ పడకపోవడం.. ఏసీ గదుల్లో సౌకర్యవంతమైన దుస్తులు ధరించినప్పటికీ పనిపై అంకితభావం తగ్గకపోవడం' అనే క్యాప్షన్స్‌తో బ్లాగ్‌లో ఆయన ఫొటోలు పంచుకున్నారు. పరిస్థితులు మారుతున్నప్పటికీ నేర్చుకోవడం కొనసాగించాలని, ఎప్పుడూ రాజీ పడకూడదని అందులో పేర్కొన్నారు. ప్రస్తుతం నాగ్ అశ్విన్ దర్శకత్వంలో రూపొందుతోన్న 'కల్కి 2898 ఏడీ' సీక్వెల్ షూటింగ్‌లో అమితాబ్ బిజీగా ఉన్నారు.

# మళయాళ క్రైమ్ థ్రిల్లర్ ధృడం

మలయాళంలో మంచి విజయాన్ని అందుకున్న 'ధృఢం' ఇప్పుడు ఓటీటీలోకి వచ్చేసింది. జియో హాట్‌స్టార్ వేదికగా తెలుగులోనూ స్ట్రీమింగ్ అవుతున్నది. విజయ్ (షేన్ నిగమ్) శిక్షణ అనంతరం తొలిసారి కుజినీలం పోలీస్‌స్టేషన్‌కు ఎస్సైగా వెళ్తాడు. ఆ ఊరు, ఆ ప్రాంతం శాంతిభద్రతలకు నెలవు. చాలా ప్రశాంతమైన వాతావరణం. స్టేషన్‌కు వెళ్లిన తర్వాత అందులో పనిచేస్తున్న పోలీసులందరూ ఎంతో స్నేహంగా ఉంటారు. డ్యూటీల విషయంలో ఒకరికి ఒకరు తోడుగా ఉంటూ ఒక కుటుంబంలా కలిసి పనిచేస్తుంటారు. ఎస్సైగా విజయ్ బాధ్యతలు తీసుకున్న రెండు రోజులకే ఊరి చివరన గుర్తుపట్టలేని స్థితిలో శవం బయటపడుతుంది. కేసు నమోదు చేసి, విచారణ మొదలుపెట్టిన మరుసటి రోజే స్థానిక ÷నాన్స్ కంపెనీలో దోపిడీ జరుగుతుంది. 120 సవర్ల బంగారం, రూ.50లక్షల నగదు దోచేస్తారు. ప్రశాంతమైన ఊళ్లో ఇలా జరుగుతున్నాయేంటి? అనుకునేలోపే డ్యామ్ దగ్గర మరో శవం బయటపడుతుంది. దీంతో ఆ ఏరియా గురించి వార్తల్లో చర్చనీయాంశమవుతుంది. ఈ కేసులను పరిష్కరించాలని ఎస్సై విజయ్‌పై ఉన్నతాధి కారులు ఒత్తిడి తెస్తారు. ఎటు వెళ్లినా ఎలాంటి ఆధారాలు లభించకపోవడంతో విజయ్ తలపట్టుకుని కూర్చొంటాడు. వారం రోజుల్లో కేసు పరిష్కరించకపోతే, ఆ బాధ్యతలు వేరొకరికి అప్పగిస్తామని ఉన్నతాధికారులు హెచ్చరిస్తారు. మరి ఆ శవాలు ఎవరివి? వాళ్లను ఎవరైనా హత్య చేశారా? ÷నాన్స్ కంపెనీలో దోపిడీ చేసిందెవరు? తదితర విషయాలను విజయ్ ఎలా కనిపెట్టాడు? ఈ క్రమంలో అతడికి ఎదురైన సవాళ్లు ఏంటి? అన్నది తెలియాలంటే సినిమా చూడాల్సిందే. ప్రేక్షకులను కుర్చీ అంచున కూర్చోబెట్టి, అలరించడంలో క్రైమ్ ఇన్వెస్టిగేషన్ థ్రిల్లర్‌లు ఎప్పుడూ ముందుంటాయి. అయితే, ఆ కథ.. విచారణ జరిగే తీరును తెరపై ఎలా ప్రజెంట్ చేశారన్న దానిపైనే మూవీ విజయం ఆధారపడి ఉంటుంది.



అక్షరకలం
తెలుగు దినపత్రిక
నల్లగొండ-సూర్యాపేట-యాదాద్రి

# జర్నలిస్టు పిల్లలకు ఫీజులో రాయితీ సర్క్యులర్ జారీ చేయండి

## అధికారులకు టీయుడబ్ల్యూజే జిల్లా కమిటీ విజ్ఞప్తి

## తక్షణమే సర్క్యులర్ జారీకి చర్యలు తీసుకుంటామని హామీ





**అక్షరకలం నల్గొండ**

నల్గొండ జిల్లాలోని జర్నలిస్టు కుటుంబ సభ్యుల పిల్లలకు ప్రైవేటు పాఠశాలలలో ఫీజులో 75 శాతం నుంచి 100 శాతం వరకు రాయితీకి సంబంధించిన సర్క్యులర్ ను వెంటనే జారీ చేయాలని టియుడబ్ల్యూజే( ఐజేయు ) జిల్లా కమిటీ విజ్ఞప్తి చేసింది. బుధవారం కలెక్టరేట్ లో అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్ కు, డిఆర్ఓ దశరథకు వినతి పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా సంఘం నాయకులు మాట్లాడుతూ ఫీజులో రాయితీకి సంబంధించిన సర్క్యులర్ కోసం ఈ నెల 5వ తేదీన జిల్లా విద్యాశాఖ అధికారికి విజ్ఞప్తి చేయడం జరిగిందన్నారు. అయితే సాంకేతిక కారణాలతో సర్క్యులర్ జారీ లో ఆలస్యం జరిగిందని తెలిపారు. పాఠశాలలు పునః ప్రారంభమైన దృష్ట్యా పేద మధ్యతరగతి కుటుంబాలు అధికంగా ఉన్న జర్నలిస్ట్ కుటుంబ సభ్యులకు న్యాయం చేయాలని కోరారు. ఇతర జిల్లాలలో జారీ అయిన విషయాన్ని అధికారుల దృష్టికి తీసుకపోవడంతో పాటు అందుకు సంబంధించిన ప్రతులను కూడా అందించారు. జర్నలిస్టుల సంక్షేమం దృష్ట్యా తక్షణమే సర్క్యులర్ జారీకి చర్యలు తీసుకుంటామని అధికారులు హామీ ఇచ్చినట్లు యూనియన్ నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో టియుడబ్ల్యూజే ఐ జేయు జిల్లా అధ్యక్షుడు గార్లపాటి కృష్ణారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి పులిమామిడి మహేందర్ రెడ్డి, నల్గొండ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు చంద్రశేఖర్ రెడ్డి, జిల్లా ఎలక్ట్రాన్ మీడియా ప్రధాన కార్యదర్శి దోటి శ్రీనివాస్, చిన్న పత్రికల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పిట్టల రామకృష్ణ, జిల్లా ప్రెస్ క్లబ్ సహాయ కార్యదర్శి కంచర్ల అంజయ్య, జిల్లా నాయకులు ఐబీసీ కెమెరామెన్ వినోద్, దశరథ, సూరారపు ప్రసాద్, రమేష్, జర్నలిస్టులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మిక తనిఖీ చేసిన ఎమ్మెల్యే బాలునాయక్



**అక్షరకలం దేవరకొండ**

దేవరకొండ ప్రభుత్వ ప్రాంతీయ ఆసుపత్రిని స్థానిక శాసనసభ్యులు శ్రీ నేనావత్ బాలు నాయక్ గారు బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రికి వచ్చిన ఎమ్మెల్యే నేరుగా అంతర్గత రోగుల (ఇన్) వార్డులను సందర్శించి, అక్కడ చికిత్స పొందుతున్న రోగులను స్వయంగా పరామర్శించారు. వారి ఆరోగ్య పరిస్థితులను, ఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవల తీరును అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రోగులకు అందిస్తున్న భోజన వసతులను, వంటశాలను ఎమ్మెల్యే పరిశీలించారు. భోజనం నాణ్యతగా ఉంటుందా లేదా అని రోగులను నేరుగా అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆసుపత్రి రికార్డులను, మందుల లభ్యతను తనిఖీ చేసిన ఎమ్మెల్యే.. పేద, మధ్యతరగతి ప్రజలకు నాణ్యమైన ఉచిత వైద్యం అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ఆసుపత్రికి వచ్చే రోగుల పట్ల వైద్యులు, సిబ్బంది మానవతా దృక్పథంతో వ్యవహరించాలని, విధుల్లో ఎలాంటి అలసత్వాన్ని సహించేది లేదని స్పష్టం చేశారు. ఆసుపత్రి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, అవసరమైన అత్యవసర మందులను నిరంతరం అందుబాటులో ఉంచాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపరింటెండెంట్, వైద్యులు, సిబ్బందితో పాటు స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# చిట్యాల జడ్.పి.హెచ్.ఎస్ గణిత ప్రతిభావంతులకు నగదు పురస్కారాలు



**అక్షర కలం : చిట్యాల**

నల్గొండ జిల్లా చిట్యాల ప్రభుత్వ పాఠశాల పూర్వ విద్యార్థి, ప్రస్తుతం నాగార్జునసాగర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల గణిత అధ్యాపకులు (నల్లగొండ జిల్లా తెలంగాణ సాహితి ఉపాధ్యక్షులు) దాసరి శ్రీరాములు తన చదువుల తల్లిపై ఉన్న మక్కువను చాటుకున్నారు. తాను బాల్యంలో చదివిన చిట్యాల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గణితంలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ప్రోత్సహించేందుకు, తన తల్లిదండ్రుల జ్ఞాపకార్థం ఏర్పాటు చేసిన "దాసరి సత్తమ్మ సాయిలు విద్యా, సాహిత్య సహకార సంస్థ" తరఫున ఈ ఏడాది కూడా రూ. 6,100/- ల నగదు బహుమతులను అందజేశారు. ?పాఠశాలలో నిర్వహించిన ఈ ప్రత్యేక కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ తన పేదరికాన్ని జయించడానికి ఈ ప్రభుత్వ బడిలో నేర్చుకున్న చదువే కారణమన్నారు. సమాజాన్ని, దేశాన్ని మార్చే శక్తి చదువుకు మాత్రమే ఉందని, విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన గణితశాస్త్రాన్ని ఇష్టపడి చదవాలని కోరారు. ప్రధానోపాధ్యాయురాలు పాఠశాల గజిటెడ్ ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి సుశీల మాట్లాడుతూ ఇదే బడిలో చదివిన శ్రీరాములు గారు నేడు విద్యార్థులను ప్రోత్సహించే స్థాయికి ఎదగడం గర్వకారణమన్నారు. విద్యార్థులు ఆయన్ని స్ఫూర్తిగా తీసుకుని బంగారు భవిష్యత్తును నిర్మించుకోవాలని పిలుపునిచ్చారు. ?నగదు బహుమతులు పొందిన విద్యార్థులు: జి. సంకీర్తన, ఎండి. షాహిన్, బి. పూజ, ఎస్కే. యాస్మిన్, పి. శిరీష. ఉన్నారు. ?ఈ కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయులు చిలకరాజు శ్రీనివాస్, కోణం శ్రీనివాస్, ఎ. పద్మజ, ఎ. కవిత, ఎన్. సైదులు, చ. ప్రసన్న, జి. శైలజ, జె. మంజుల, ఎండి. సాదిక్, ఎం. జానకి, ఎం. సౌమ్య తదితరులు పాల్గొని విద్యార్థులను అభినందించారు. విద్యార్థుల భవిష్యత్తుకై పాటుపడుతున్న దాత దాసరి శ్రీరాములు కు పాఠశాల ఉపాధ్యాయ బృందం ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసింది.

# అజీమ్ ప్రేమ్‌జీ వర్సిటీ స్కాలర్‌షిప్‌కు గిరిజన విద్యార్థిని ఎంపిక

**అక్షరకలం దేవరకొండ,**

స్థానిక తెలంగాణ గిరిజన సంక్షేమ మహిళా డిగ్రీ కళాశాలకు చెందిన విద్యార్థిని జరుపుల దీపిక జాతీయ స్థాయిలో అత్యంత ప్రతిష్టాత్మకమైన 'అజీమ్ ప్రేమ్‌జీ యూనివర్సిటీ స్కాలర్‌షిప్'కు ఎంపికైంది. ఈ మేరకు బుధవారం కళాశాల ప్రాంగణంలో విద్యార్థినిని ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. హరిప్రియ గారు మాట్లాడుతూ.. జాతీయ స్థాయి పోటీని తట్టుకుని, ఎంతో కఠినమైన వడపోత ప్రక్రియ ద్వారా దేశంలోనే అగ్రగామి విద్యాసంస్థ అయిన అజీమ్ ప్రేమ్‌జీ వర్సిటీ స్కాలర్‌షిప్‌ను సాధించడం గిరిజన మహిళా కళాశాలకే గర్వకారణమన్నారు. గ్రామీణ, గిరిజన ప్రాంత విద్యార్థినుల్లో అద్భుతమైన ప్రతిభ దాగి ఉందని, సరైన ప్రోత్సాహం అందిస్తే వారు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించగలరని దీపిక నిరూపించిందని కొనియాడారు. ఉన్నత చదువుల కోసం ఈ స్కాలర్‌షిప్ దీపికకు ఎంతో దోహదపడుతుందని ఆకాంక్షించారు. ఈ ఘన విజయం సాధించిన విద్యార్థిని జరుపుల దీపికను కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. హరిప్రియతో పాటు వైస్ ప్రిన్సిపాల్, వివిధ విభాగాల అధ్యాపక బృందం, తోటి విద్యార్థినులు ప్రత్యేకంగా అభినందించి, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కళాశాల సిబ్బంది, విద్యార్థినులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# చిన్న రావులపల్లిలో ఘనంగా ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశాలు





**అక్షరకలం బీబీనగర్**

యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండలంలోని చిన్న రావులపల్లి గ్రామంలో లబ్ధిదారులు గోరుకంటి కవిత, కొనిజి గోపాల్ చారిల నూతన ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశ కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత, భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ ఇండ్లు మంజూరయ్యాయి. ?ఈ గృహప్రవేశ కార్యక్రమాల్లో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి పింగల్ రెడ్డి, పొట్టోల్ల శ్యామ్ గౌడ్ ముఖ్య అతిథులుగా పాల్గొని లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీబీనగర్ మండల పార్టీ అధ్యక్షుడు సురకంటి సత్తి రెడ్డి, పిఎసిఎస్ వైస్ చైర్మన్ గడ్డం బాలరాజ్ గౌడ్, గ్రామ శాఖ అధ్యక్షుడు సారాజి కిట్టు, మాజీ సర్పంచులు బేజం శ్రీనివాస్, బక్కన దేవదాసు పాల్గొన్నారు. అలాగే వార్డు సభ్యులు గుడే వెంకటేష్, బెజం శివకుమార్, మొగిలిపాక ఉప్పలమ్మ, వాడకాల పండు, బక్కన నర్సింహా, వాడకాల భాను, అంబేత్తు భాను తదితర కాంగ్రెస్ శ్రేణులు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్స్ పంపిణీ చేసిన కౌన్సిలర్ టీఎన్ఆర్ జగదీష్

**జోగులాంబ గద్వాల్ జిల్లా అక్షర కలం ప్రతినిధి**



స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, దౌదరిపల్లిలో విద్యార్థి, విద్యార్థినులకు అవసరమైన పాఠ్యపుస్తకాలు మరియు నోట్‌బుక్స్‌ను కౌన్సిలర్ టీఎన్ఆర్ జగదీష్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులకు విద్యా సామగ్రిని అందజేశారు. ఈ సందర్భంగా టీఎన్ఆర్ జగదీష్ మాట్లాడుతూ, విద్యార్థుల భవిష్యత్తుకు విద్యే బలమైన పునాది అని అన్నారు. ప్రతి విద్యార్థి కష్టపడి చదివి ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. ఆర్థిక ఇబ్బందులు విద్యాభ్యాసానికి అడ్డంకిగా మారకూడదనే ఉద్దేశంతో పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్స్ పంపిణీ చేసినట్లు తెలిపారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు కౌన్సిలర్ జగదీష్ సేవా కార్యక్రమాలను అభినందిస్తూ విద్యార్థులకు అందించిన సహకారానికి కృతజ్ఞతలు తెలిపారు. విద్యార్థులు కూడా ఆనందం వ్యక్తం చేస్తూ ఆయనకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, స్థానిక ప్రజాప్రతినిధులు, తల్లిదండ్రులు, విద్యార్థులు గోపాలు , నాగరాజు , కబడి కృష్ణ , నరసింహులు , పాల్గొన్నారు.

# పట్టణ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిగా గజ్జల చందర్ విజయం








**మందమర్రి, జూన్ 17 అక్షర కలం:**

పట్టణ ప్రెస్ క్లబ్ నూతన కమిటీ ఎన్నికలు బుధవారం ఉత్కంఠభరితంగా నిర్వహించబడ్డాయి. అధ్యక్ష పదవికి గజ్జల చందర్, తేల్ల విజయ్ కుమార్, ఎండి అక్బర్ పోటీ చేయగా, సభ్యులు రహస్య బ్యాలెట్ పద్ధతిలో తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. క్లబ్‌లో మొత్తం 38 ఓట్లు ఉండగా, గజ్జల చందర్‌కు 23 ఓట్లు, తేల్ల విజయ్ కుమార్‌కు 13 ఓట్లు, ఎండి అక్బర్‌కు 2 ఓట్లు లభించాయి. దీంతో జి చందర్ తన సమీప ప్రత్యర్థి విజయ్ కుమార్‌పై 10 ఓట్ల మెజారిటీతో విజయం సాధించి అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. అదేవిధంగా ప్రధాన కార్యదర్శిగా ఎండి సలాముద్దీన్, కోశాధికారిగా సకినాల శంకర్ ఎన్నికయ్యారు. ఈ ఎన్నికలను హడక్ కమిటీ ఆధ్వర్యంలో సజావుగా నిర్వహించారు. అనంతరం హడక్ కమిటీ సభ్యులు భావన్నపెల్లి శ్రీనివాస్, బొడ్డు మల్లేష్, రెహమత్ ఖాన్, ఎండి హుస్సేన్, చెట్టుపెల్లి విజయ్ తదితరులు నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులకు నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా అధ్యక్షుడిగా ఎన్నికైన గజ్జల చందర్ మాట్లాడుతూ, ఎన్నికలను పారదర్శకంగా, పగడ్బందీగా నిర్వహించిన హడక్ కమిటీ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. క్లబ్ సభ్యుల సంక్షేమం, అభివృద్ధి కోసం నూతన కమిటీ సమష్టిగా కృషి చేస్తుందని తెలిపారు. అనంతరం నూతన కమిటీ సభ్యులను హడక్ కమిటీ సభ్యులు, వివిధ జర్నలిస్టు సంఘాల నాయకులు ఘనంగా సన్మానించారు. అలాగే హడక్ కమిటీ సభ్యులను నూతన కమిటీ తరఫున సత్కరించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ముగింపు దిశగా ధాన్యం కొనుగోలు....

**- జిల్లా రైతులకు 846.00 కోట్ల రూపాయలు చెల్లింపు....**

**- 507 ధాన్యం కొనుగోలు కేంద్రాలు**

**కేంద్రాలలో కొనుగోలు పూర్తి....**

**- జిల్లా కలెక్టర్ ప్రతిమాసింగ్.....**

**మెదక్/ కొల్చారం జూన్ 17(అక్షర కలం):-**

**ధాన్యం కొనుగోలు ముగింపు**



దిశలో ఉన్నాయని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ స్పష్టం చేశారు. జిల్లా వ్యాప్తంగా 93,950 మంది రైతుల నుంచి,4,10,166.480 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసి,81,301 మంది రైతుల బ్యాంకు ఖాతాలో 846.00 కోట్లు జమచేశామన్నారు. ఈరోజు వరకు 507 ధాన్యం కొనుగోలు కేంద్రాలుమూసివేశామన్నారు. రైతులు అధైర్య పడోద్దని, ధాన్యాన్ని చివరి గింజ వరకు ప్రభుత్వం కొనుగోలుకు సిద్ధంగా ఉందని జిల్లా కలెక్టర్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.

# నార్కట్ పల్లి నూతన సీఐగా సిరికొండ సురేష్ బాధ్యతల స్వీకరణ

**అక్షర కలం. : చిట్యాల**



నల్గొండ జిల్లా నార్కట్ పల్లి పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ (సీఐ) గా సిరికొండ సురేష్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. నిన్నటి వరకు నల్గొండ స్పెషల్ బ్రాంచ్ 2 సీఐగా విధులు నిర్వహించిన ఆయన, ఇటీవల జరిగిన బదిలీల్లో భాగంగా నార్కట్ పల్లి సర్కిల్ బాధ్యతలను చేపట్టారు. ?ఇక్కడ సీఐగా పనిచేసిన కైగురి నాగరాజు హైదరాబాద్ ఐజీ కార్యాలయానికి బదిలీ కావడంతో, ఆయన స్థానంలో సురేష్ నియమితులయ్యారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం నూతన సీఐ సిరికొండ సురేష్ మాట్లాడుతూ పరిధిలోని శాంతిభద్రతల పరిరక్షణకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తామని, ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ పారదర్శకమైన సేవలు అందిస్తామని స్పష్టం చేశారు. నేరాల నియంత్రణతో పాటు, చట్టవ్యతిరేక కార్యకలాపాలపై కఠినంగా వ్యవహరిస్తామని హెచ్చరించారు. ?ఈ సందర్భంగా నూతన సీఐకి పోలీస్ సిబ్బంది, స్థానిక ప్రముఖులు మరియు విలేకరులు శుభాకాంక్షలు తెలియజేశారు.

అక్షరకలం
తెలుగు దినపత్రిక
నల్లగొండ-సూర్యాపేట-యాదాద్రి

# ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయం

## మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

## క్యాంపు కార్యాలయంలో వినతులు స్వీకరించిన మంత్రి

## పలువురికి ఆర్థిక సహాయం అందజేత

## మర్యాదపూర్వకంగా కలిసిన ట్రైనీ కలెక్టర్ శ్రీకాంత్ రెడ్డి

**ఉమ్మడి నల్గొండ బ్యూరో అక్షరకలం**

ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించడమే ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. బుధవారం నల్గొండ పట్టణంలోని క్లాక్ టవర్ సెంటర్‌లో గల మంత్రి క్యాంపు కార్యాలయం (ఇందిరా భవన్)లో ఆయన ప్రజల నుండి వినతి పత్రాలను స్వీకరించారు. జిల్లా నలుమూలల నుండి వచ్చిన ప్రజలు తమ సమస్యలను మంత్రికి స్వయంగా వివరించారు. ప్రజల బాధలను, సమస్యలను శ్రద్ధగా విన్న మంత్రి కోమటిరెడ్డి.. వెంటనే స్పందించి సంబంధిత అధికారులతో ఫోన్లో మాట్లాడారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ న్యాయం జరిగేలా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అనంతరం పలువురు బాధితులకు మంత్రి తన చేతుల మీదుగా ఆర్థిక సహాయాన్ని అందజేసి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ ప్రజా దర్బార్ కార్యక్రమంలో నల్గొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, డిసిసిబి డైరెక్టర్ పాశం సంపత్ రెడ్డి, నల్లగొండ, కనగల్ మాజీ జెడ్పిటిసిలు వంగూరి లక్ష్మయ్య, నర్సింగ్ శ్రీనివాస్ గౌడ్ లతో పాటు పలువురు కార్పొరేటర్లు, సర్పంచులు, మాజీ కౌన్సిలర్లు, పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.





**-మంత్రిని కలిసిన ట్రైనీ కలెక్టర్...**

నల్గొండ జిల్లాకు నూతనంగా వచ్చిన ట్రైనీ కలెక్టర్ శ్రీకాంత్ రెడ్డి బుధవారం ఇందిరా భవన్‌లోని మంత్రి క్యాంపు కార్యాలయంలో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రికి ఆయన పుష్పగుచ్ఛం (బొకే) అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. మంత్రి కోమటిరెడ్డి ఆయనను అభినందిస్తూ, జిల్లా అభివృద్ధికి, ప్రజా సేవకు అంకితభావంతో పనిచేయాలని సూచించారు.

# కళ్యాణ మహోత్సవానికి ఆహ్వానం




**అక్షరకలం, చౌటుప్పల్**

యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో శ్రీశ్రీశ్రీ పెద్దిరాజు పెద్దమ్మ తల్లి దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో శ్రీశ్రీశ్రీ పెద్దిరాజు పెద్దమ్మ తల్లి కళ్యాణ మహోత్సవం నిర్వహిస్తున్నారు. కళ్యాణ మహోత్సవానికి సంస్థాన్ నారాయణపురం ఎస్ఐ జె. జగన్ కి ఆహ్వాన పత్రం అందజేసారు ముదిరాజ్ సంఘం అధ్యక్షులు ఉప్పరగొని యాదయ్య,మాజీ అధ్యక్షులు నిమ్మల నాగేష్ ముదిరాజ్.ఈ కార్యక్రమంలో పెద్దమ్మ గుడి చైర్మన్ గట్టు గోపాల్,మాజీ ఉపాధ్యక్షులు ఉప్పరగోని యాదయ్య,పులమోని వెంకటేష్,ఉప్పరగొని రమేష్, చింతల సత్తయ్య,ముదిరాజ్ సంఘం నాయకులు,తదితరులు, పాల్గొన్నారు.

# వ్యవసాయ భూములు కౌలు బహిరంగ వేలం



**అక్షరకలం కోదాడ**

మండల పరిధిలోని తొగర్రాయి గ్రామం శ్రీ వేణుగోపాలస్వామి వారి ఆలయ వ్యవసాయ భూములు కౌలు బహిరంగ వేలం ఆలయ ప్రాంగణంలో దేవాలయ కార్య నిర్వహణ అధికారి తుమ్మల వెంకట చలపతి ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. ఈ వేలంపాటలో 2026-27 సంవత్సరాలకు కౌలుకు 121 సర్వేనెంబర్ లో 3 ఎకరాల30 కుంటల భూమిని వంక అప్పారావు 97 వేల రూపాయలకు, అదే సర్వే నెంబర్ లోని 5 ఎకరాల భూమిని పులి సులోచనరావు 2 లక్షల20 వేల రూపాయలకు, 23 సర్వేనెంబర్ లో ఎకరం 30 కుంటల భూమి 16 వేల రూపాయలకు, 125 సర్వే నెంబర్ లోని 10 ఎకరాల 8కుంటల భూమి ని నాలుగు లక్షల 15 వేల రూపాయలకు బహిరంగ వేలములో కౌలు రైతులు దక్కించుకున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లిక్కి వెంకటయ్య, దేవాలయ చైర్మన్ మదన్, కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి పులి సులోచన రావు, తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి జన్మదిన వేడుకలు

**--25 కేజీల భారీ కేక్ కట్ చేసి ప్రజలకు పంపిణీ చేసిన భాస్కర్‌రావు**

**అక్షరకలం కోదాడ**



కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి జన్మదిన వేడుకలను కాంగ్రెస్ నాయకుడు భాషబోయిన భాస్కర్‌రావు ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని బస్టాండ్ ఎదురుగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో 25 కేజీల భారీ కేక్‌ను కట్ చేసి ప్రజలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా భాస్కర్‌రావు మాట్లాడుతూ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి ప్రజాసేవకు అంకితభావంతో పనిచేస్తూ నియోజకవర్గ అభివృద్ధికి విశేష కృషి చేస్తున్నారని అన్నారు. ప్రజల సమస్యల పరిష్కారంలో ఆమె ఎల్లప్పుడూ ముందుంటూ అన్ని వర్గాల ప్రజల ఆదరణ పొందుతున్నారని పేర్కొన్నారు. ఆమెకు ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు కలగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు రాయపూడి వెంకటనారాయణ, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని ఎమ్మెల్యేకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కేక్ పంపిణీ చేసి వేడుకలను ఉత్సాహంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు రాయపూడి వెంకటనారాయణ, తాటికొండ నాగిరెడ్డి కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, చీదెల్లహనుమంతరావు, వేమూరి లక్ష్మీనారాయణ వ్యవస్థాపకుడు పంది తిరపయ్య తదితరులు నాయకులు పాల్గొన్నారు,

# ఓటర్ల జాబిత సమగ్ర సవరణ ప్రక్రియ బూత్ లెవెల్ ఏజెంట్ల సమావేశానికి ముఖ్యఅతిథిగా సార్ జోనల్ ఇంచార్జ్ అహాన్యా

**జోగులాంబ గద్వాల్ జిల్లా అక్షర కలం ప్రతినిధి**




ఈరోజు జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో డికె. బంగ్లా లో జిల్లా అధ్యక్షుడు రామాంజనేయులు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఓటర్ల జాబిత సమగ్ర సవరణ ప్రక్రియ బూత్ లెవెల్ ఏజెంట్ల సమావేశానికి ముఖ్యఅతిథిగా సార్ జోనల్ ఇంచార్జ్ అహాన్యా హాజరయ్యారు..ఈ సందర్భంగా సార్ జోనల్ ఇంచార్జ్ అహన్య రాజ్ మాట్లాడుతూ..2002 తర్వాత తొలిసారి జరుగుతున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియ ద్వారా చనిపోయిన వారు, ఇల్లు మారిన వారు ,డబల్ ఎంట్రీ ల పేర్లను తొలగించి 18 ఏళ్లు నిండిన అర్హులైన పతి భారతీయుడిని ఓటరు జాబితాలో చేర్పించాలన్నారు.ఓటర్ల జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ పక్య ప్రజాస్వామ్య పరిరక్షణలో అత్యంత కీలకమని అన్నారు..ఓటు హక్కును కాపాడుకోవాల్సిన బాధ్యత మన అందరిపై ఉందని అన్నారు.. ఈ నెలప్రారంభమయ్యే ఇంటింటి సర్వేలో కార్యకర్తలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు..ప్రతి అరుడైన ఓటర్ పేరు జాబితాలో ఉండేలా బిఎల్ఎలు అప్రమంతంగా పనిచేయాలని సూచించారు.. నిజమైన ఓటర్లు ఇబ్బంది పడకుండా ప్రజలకు అండగా నిలవాలని అన్నారు..ఈ కార్యక్రమంలో జిల్లా యువ నాయకురాలు డికె. స్నిగ్ధ రెడ్డి , రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రామచంద్ర రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి రవికుమార్ ఎక్బోటే,ఎన్ రెడ్డి, శ్యామ్ రావ్, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ అక్కల రమాదేవి, పట్టణ అధ్యక్షురాలు రజక జయశ్రీ, జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు సమతా గౌడ్,జిల్లా కార్యదర్శి మంజుల తదితరులు ఉన్నారు..

# మిస్టరీ వీడింది

## టెక్నికల్ ఆధారాలతో ఎన్టీఆర్ విగ్రహం దహనం కేసును ఛేదించిన నల్గొండ పోలీసులు

## బెడ్‌షీట్లు కప్పి, పెట్రోల్ పోసి నిప్పంటించిన దుండగులు

## నిందితులు హైదరాబాద్, రంగారెడ్డి వాసులుగా గుర్తింపు

## కేసును వేగంగా ఛేదించిన స్పెషల్ టీమ్స్‌ను అభినందించిన ఎస్పీ

**అక్షరకలం నిఘావిభాగం**

నల్గొండ పట్టణంలో సంచలనం సృష్టించిన మాజీ ముఖ్యమంత్రి, ప్రముఖ సినీ నటుడు నందమూరి తారక రామారావు (ఎన్టీఆర్) విగ్రహం దహనం ఘటనను నల్లగొండ టూ టౌన్ పోలీసులు అత్యంత వేగంగా ఛేదించారు. ప్రజల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టి, సామాజిక ఉద్రిక్తతలను సృష్టించాలనే కుట్రతో ఈ ఘాతుకానికి పాల్పడిన ఇద్దరు నిందితులను అరెస్టు చేసినట్లు జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ మీడియా సమావేశంలో అధికారికంగా వెల్లడించారు.

**అసలేం జరిగింది?**

జూన్ 6వ తేదీ తెల్లవారుజామున నల్లగొండ పట్టణంలోని హైదరాబాద్ రోడ్డులో, ఎన్.జి. కళాశాల సమీపంలో ఉన్న ఎన్టీఆర్ విగ్రహాన్ని గుర్తు తెలియని వ్యక్తులు పెట్రోల్ పోసి తగులబెట్టారు. ఈ ఘటన రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర చర్చనీయాంశంగా మారింది. మున్సిపల్ 48వ వార్డు అధికారి బుజనూరి స్వప్న ఇచ్చిన ఫిర్యాదు మేరకు నల్లగొండ టూ టౌన్ పోలీస్ స్టేషన్‌లో క్రైమ్ నం.232/2026 కింద కేసు నమోదైంది. బి ఎన్ ఎస్ సెక్షన్లు 326(ఎఫ్ ), 196, 126(2), 324(4), 292 టిడి పిపి యాక్ట్ -1984 సెక్షన్-4 ప్రకారం పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

**సాంకేతిక ఆధారాలతో నిందితుల వేట**

ఘటన తీవ్రతను పరిగణనలోకి తీసుకున్న జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఆదేశాల మేరకు, డీఎస్పీ కె. శివరాం రెడ్డి పర్యవేక్షణలో ప్రత్యేక దర్యాప్తు బృందాలు రంగంలోకి దిగాయి. నల్లగొండ సీసీఎస్, టూ టౌన్ పోలీసుల సంయుక్త బృందాలు సంఘటన స్థల పరిసరాల్లోని వందలాది గంటల సీసీటీవీ ఫుటేజీలను జల్లెడ పట్టాయి. అనుమానాస్పద వాహనాల కదలికలు, సాంకేతిక ఆధారాలు, ప్రయాణ వివరాలను లోతుగా విశ్లేషించి నిందితులను గుర్తించారు.

**కుట్ర కోణం...**

రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో ఉన్న ఎన్టీఆర్ విగ్రహాలను లక్ష్యంగా చేసుకుని వాటిని ధ్వంసం చేయాలని, తద్వారా ప్రజల్లో ఆగ్రహం, ఆందోళనలు రేకెత్తించి ఉద్రిక్తతలు సృష్టించాలని నిందితులు ప్రణాళిక రూపొందించినట్లు విచారణలో తేలింది.
?ఈ కుట్రలో భాగంగా మొదట నల్లగొండలోని ఎన్టీఆర్ విగ్రహాన్ని ఎంచుకున్నారు. జూన్ 6వ తేదీ తెల్లవారుజామున సుమారు 3:45 గంటల సమయంలో నిందితులు ఒక బలెనో కారులో నల్లగొండకు చేరుకున్నారు. ముందస్తుగా తెచ్చుకున్న రెండు పాత బెడ్‌షీట్లను ఎన్టీఆర్ విగ్రహంపై కప్పి, ఒక లీటర్ పెట్రోల్ పోసి నిప్పంటించి అక్కడి నుంచి పరారయ్యారు.

**నిందితుల వివరాలు...**

పాలకురి అశోక్ కుమార్ గౌడ్ (45) -- ప్రైవేట్ లెక్చరర్, చైతన్యపురి, హైదరాబాద్. (ఈయనకు చెందిన బలెనో కారు నంబర్ టీఎస్-07- హెచ్ టి -2430 లోనే నేరానికి వచ్చారు). ఎలుకంటి ప్రణీత్ (23) -- ప్రైవేట్ ఉద్యోగి, మహేశ్వరం మండలం, రంగారెడ్డి జిల్లా.కాగా నేరానికి ఉపయోగించిన బలెనో కారు, రెండు మొబైల్ ఫోన్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. డిజిటల్ ఆధారాలను సైతం పోలీసులు విశ్లేషిస్తున్నారు.

**శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు...**

సామాజిక శాంతి, సామరస్యాలను దెబ్బతీసే కుట్రలను పోలీసులు నిరంతరం పర్యవేక్షిస్తున్నారని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ స్పష్టం చేశారు. ప్రజల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టడం, ప్రజా ఆస్తులను ధ్వంసం చేయడం వంటి చర్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని, ఇటువంటి ఘటనలకు పాల్పడే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.

**అభినందనలు...**

ఈ కేసును అత్యంత వేగంగా ఛేదించిన డీఎస్పీ కె. శివరాం రెడ్డి, టూ టౌన్ సీఐ ఎస్. రాఘవరావు, సీసీఎస్ ఇన్‌స్పెక్టర్లు డి. చంద్రశేఖర్ రెడ్డి, జితేందర్ రెడ్డి, రూరల్ ఎస్ఐ డి. సైదాబాబు, హెడ్ కానిస్టేబుల్ విష్ణువర్ధన్ గిరి, సీసీఎస్ సిబ్బంది పుష్పగిరి, శివరాజు, సాయి, నరేశ్, నాగార్జున, కమల్, టూ టౌన్ సిబ్బంది బాలకోటి, షకీల్, శంకర్‌లను జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.




# చండూరు అంగన్వాడీ కేంద్రంలో ఘనంగా యూనిఫారాల పంపిణీ

**పిల్లలకు పౌష్టికాహారం అందించడమే ప్రభుత్వ లక్ష్యం**

**10వ వార్డు కౌన్సిలర్ కటకం రమేష్**

**అక్షరకలం, చండూరు**



చండూరు మున్సిపాలిటీ కేంద్రంలోని 4వ అంగన్వాడీ సెంటర్‌లో మూడు నుండి ఆరు సంవత్సరాల వయసు గల చిన్నారి విద్యార్థులకు స్థానిక 10వ వార్డు కౌన్సిలర్ కటకం రమేష్ చేతుల మీదుగా బుధవారం రోజు ఉచితంగా యూనిఫారాలను అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై చిన్నార్లకు దుస్తులను పంపిణీ చేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం అంగన్వాడీ కేంద్రాల ద్వారా గర్భిణులకు, బాలింతలకు మరియు చిన్న పిల్లలకు అందిస్తున్న పౌష్టికాహారాన్ని తల్లిదండ్రులందరూ ఖచ్చితంగా సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. చిన్న వయసు నుంచే పిల్లల్లో శారీరక, మానసిక ఎదుగుదలకు ఈ పోషకాహారం ఎంతగానో దోహదపడుతుందని, కాబట్టి 3 నుండి 6 సంవత్సరాల వయస్సు గల తమ పిల్లలను క్రమం తప్పకుండా ప్రతిరోజూ అంగన్వాడీ కేంద్రాలకు పంపించి వారి ఉజ్వల భవిష్యత్తుకు పునాది వేయాలని తల్లిదండ్రులను ఈ సందర్భంగా ఆయన కోరారు.

# గ్రామీణ ప్రాంతాలకు రూ. 9.12.00,000,తొమ్మిది కోట్ల పన్నెండు లక్షల నిధులు మంజూరు

**వనపర్తి జూన్ 17 ప్రతినిధి అక్షర కలం**



వనపర్తి నియోజకవర్గ పరిధిలోని గ్రామాల సర్వతోముఖాభివృద్ధికి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి ప్రత్యేక దృష్టి సారించారు. ఈ క్రమంలో 10 గ్రామ పంచాయతీ (జిపి) భవనాలు ఒక్కో దానికి రూ.20 లక్షలు మొత్తం రూ. 2 కోట్లు 11 అంగన్‌వాడీ కేంద్రాలు, 132.00 లక్షలు,ఒక్కో దానికి రూ ల.12 లక్షలు,30 విలేజ్ ఆర్గనైజేషన్,(విఒ) భవనాలు రూ. 300.00 లక్షలు, ఒక్కో దానికి రూ.10 లక్షలు,8 వ్యవసాయ గిడ్డంగులు నిలువ గోదాం రూ 240.00 లక్షలు,ఒక్కోదానికి రూ.30 లక్షలు, మహిళా శక్తిభవనం, రూ.20.00 లక్షలు, 2 వర్క్‌షెడ్ భవనాలు, రూ.20.00 లక్షలు,ఒక్కో దానికి రూ.10 లక్షలు, మొత్తం మంజూరైన నిధులు రూ.9,12,00,000/- తొమ్మిది కోట్ల పన్నెండు లక్షల రూపాయలు,మంజూరు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసినట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు.రైతన్నలకు అండగా, మహిళా సాధికారతకు,గ్రామాల రూపు రేఖలు మార్చడమే లక్ష్యంగా ఈ నిధులను మంజూరు. చేసినట్లు ఎమ్మెల్యే తెలిపారు.

## మరికల్‌లో యోగ వారోత్సవాలు;



(అక్షర కలం, నారాయణపేట జిల్లా రిపోర్టర్, జూన్,17)

అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా యోగా వారోత్సవాలలో భాగంగా బుధవారం మరికల్ గ్రామ పంచాయతీ భవనంలో గ్రామ పంచాయతీ సిబ్బంది మరియు గ్రామ పారిశుద్ధ్య కార్మికులకు యోగా శిక్షణ కార్యక్రమం నిర్వహించబడింది.ఈ కార్యక్రమం ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాల వైద్యుడు డా. హరీష్ చక్ర ఆధ్వర్యంలో, ఫార్మసిస్ట్ రుక్మిణి మరియు యోగా శిక్షకులు రవి, మహేశ్వరి సమన్వయంతో నిర్వహించబడింది. కార్యక్రమంలో సిబ్బంది సందీప్ , గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. యోగాసనాలు, ప్రాణాయామాల వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలను వివరించారు.

## పాఠశాల, కళాశాలల బస్సుల ఫిట్‌నెస్‌పై ప్రత్యేక తనిఖీలు....

- పాఠశాల బస్సులు నిబంధనలకు అనుగుణంగా ఉండాలి...
- భద్రత ప్రమాణాలు పాటించని బస్సులపై చట్టపరమైన చర్యలు....
- విద్యార్థుల భద్రతలో రాజీ లేదు: మెదక్ జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు...

**మెదక్ /కొల్చారం జూన్ 17(అక్షర కలం):-**



మెదక్ జిల్లా వ్యాప్తంగా పాఠశాలలు, కళాశాలలు పునఃప్రారంభమైన నేపథ్యంలో విద్యార్థుల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ జిల్లా పోలీసు శాఖ, రవాణా శాఖ సంయుక్తంగా పాఠశాల, కళాశాల బస్సుల ఫిట్‌నెస్‌పై ప్రత్యేక తనిఖీలు నిర్వహిస్తున్నాయి. జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు ఆదేశాల మేరకు జిల్లాలోని సర్కిల్ ఇన్‌స్పెక్టర్లు, ఎస్‌హెచ్‌ఓలు తమ పరిధిలోని విద్యాసంస్థల బస్సులను రవాణా శాఖ అధికారులతో కలిసి తనిఖీ చేస్తున్నారు. ఈ తనిఖీల్లో బస్సుల ఫిట్‌నెస్, బ్రేకులు, టైర్ల పరిస్థితి, ఫస్ట్ ఎయిడ్ బాక్స్, ఫైర్ ఎక్స్‌టింగ్విషర్, ఎమర్జెన్సీ డోర్, జీపీఎస్, సీసీ కెమెరాలు తదితర భద్రతా ప్రమాణాలను క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు.నిర్దేశిత నిబంధనలను పాటించని వాహనాలపై మోటారు వాహన చట్టం ప్రకారం చర్యలు తీసుకోవడంతో పాటు, గుర్తించిన లోపాలను వెంటనే సరిదిద్దాలని సంబంధిత విద్యాసంస్థల యాజమాన్యాలకు సూచించారు.విద్యార్థుల భద్రతే ప్రధాన లక్ష్యమని పేర్కొన్న జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు, పాఠశాల యాజమాన్యాలు, కళాశాలల నిర్వాహకులు మరియు వాహన యజమానులు అన్ని భద్రతా ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని, ఫిట్‌నెస్ లేని వాహనాలను విద్యార్థుల రవాణాకు వినియోగించరాదని సూచించారు. విద్యార్థులకు సురక్షితమైన ప్రయాణ వాతావరణం కల్పించేందుకు అన్ని విద్యాసంస్థలు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కోరారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సరితా తిరుపతయ్య గారు

**జోగులాంబ గద్వాల్ జిల్లా అక్షర కలం ప్రతినిధి**

జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల పరిధిలోని సద్దలోనిపల్లి గ్రామంలో కుర్వ రామకృష్ణ s/o పెద్ద రామన్న తన పొలం లో పని చేస్తున్న కూలీలకు నీళ్లు తీసుకరావడానికి బావి దగ్గర కు వెళ్లగా బావిలో కాలు జారీ పడి మృతి చెందడం జరిగిందివిషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సరితా తిరుపతయ్య మృతుని కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు వీరి వెంట కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఆల్వాల రాజశేఖర్ రెడ్డి, సద్దలోనిపల్లి మాజీ సర్పంచ్ గోపాల్,



ఆంజనేయులు,మంగంపేట సర్పంచ్ వెంకటేష్, గోవర్ధన్ జోగులాంబ గద్వాల్ బోరువెల్స్ అసోసియేషన్ అధ్యక్షుడు వీరన్న,మాజీ కౌన్సిలర్ ఎల్లప్ప కొండపల్లి ఈశ్వర్ మల్లెందొడ్డి మద్దిలేటి బిల్డర్ రామకృష్ణ ,పాల్వాయి అయ్యప్ప పెద్దపల్లి అశోక్, నరసింహ,అమరవాయి బి కె లక్ష్మన్న, ధోని ఆంజనేయులు తదితర కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఉన్నారు

# బుద్ధారం పెద్ద చెరువు రిజర్వాయర్ భూ సేకరణకు సంబంధించిన రైతుల అభిప్రాయాలను ప్రభుత్వానికి నివేదిస్తాం.. జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

**వనపర్తి జూన్ 17 ప్రతినిధి అక్షర కలం వై రమేష్;**

బుధవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో బుద్ధారం పెద్ద చెరువు రిజర్వాయర్ భూ సేకరణ అంశంపై సంబంధిత గ్రామ రైతులతో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జిల్లాస్థాయి చర్చల కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి రిజర్వాయర్ పరిధిలోని 101 ఎకరాల భూముల రైతులు, గ్రామస్తులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రైతులు భూ సేకరణ అంశానికి సంబంధించిన తమ అభిప్రాయాలను అధికారుల ముందు వెల్లడించారు. బుద్ధారం పెద్ద చెరువు రిజర్వాయర్ నిర్మాణంలో సేకరించనున్న 101 ఎకరాలకు సంబంధించి తమ గ్రామానికి చెందిన 200లకు పైగా చిన్న, సన్నకారు రైతులే ఉన్నారని గ్రామస్తులు తెలిపారు. తామంతా కేవలం వ్యవసాయం పైనే ఆధారపడి జీవిస్తున్నామని, భూములు కోల్పోతే తమకు ఉపాధి కోల్పోయి రోడ్డున పడతామని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం తమకు ఎకరానికి ప్రభుత్వం నిర్దేశించిన విధంగా రూ.12.50 లక్షలు కాకుండా, పెద్ద మొత్తంలో నష్టపరిహారం ఇవ్వాలని విన్నవించారు. అదేవిధంగా ఇందిరమ్మ ఇండ్లు కేటాయించాలని, ఇతర ప్రభుత్వ పథకాల లబ్ధిని చేకూర్చాలని రైతులు ప్రభుత్వాన్ని కోరారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ బుద్ధారం పెద్ద చెరువు రిజర్వాయర్



భూ సేకరణలో భాగంగా భూములు కోల్పోనున్న రైతుల అభిప్రాయ సేకరణ కోసమే ఈ జిల్లాస్థాయి చర్చల కమిటీ సమావేశాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రభుత్వం ఆయా ప్రాంతాల్లో మార్కెట్ రేట్ల కు అనుగుణంగా ధరను నిర్ణయిస్తుందని, ఈ విషయంలో రైతులు ఆమోదయోగ్యం కానీ పరిహారాన్ని కోరడం సరైన విధానం కాదని సూచించారు. రైతులకు న్యాయం చేసేందుకే ప్రభుత్వం తరఫున తాము ఎప్పుడు ప్రయత్నిస్తామని తెలిపారు. కాబట్టి రైతులు వాస్తవ పరిస్థితులను ఆధారంగా చేసుకుని తమ విన్నపాన్ని తెలియజేయాలని సూచించారు. తద్వారా తాము రైతుల విన్నపాన్ని ప్రభుత్వానికి నివేదించి న్యాయం చేసే దిశగా అడుగులు వేస్తామని తెలియజేశారు. అదేవిధంగా భూములు కోల్పోయే వారికి ఇందిరమ్మ ఇండ్ల మంజూరు విషయంలో ప్రాధాన్యత ఇస్తామని, కలెక్టర్ హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ వినోద్ కుమార్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ తిరుపతయ్య, ఆర్డీవో సుబ్రహ్మణ్యం, ఇతర రెవెన్యూ అధికారులు, గ్రామ సర్పంచి శేఖర్ , గ్రామస్తులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో రైతులకు సరిపడా యూరియా నిల్వలు

### ఎరువుల గోదాంలు మరియు విక్రయ కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్

**జగిత్యాల జూన్ 17 (అక్షర కలం)**

జిల్లాలో రైతులకు సరిపడా యూరియా నిల్వలు అందుబాటులో ఉన్నాయని జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ తెలిపారు. బుధవారం జగిత్యాల రూరల్ మండలం పొలాస గ్రామం లోని పీఏసీఎస్



ఆధ్వర్యం లో నిర్వహిస్తున్న ఎరువుల విక్రయ కేంద్రాన్ని కలెక్టర్ అకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా యూరియా అప్ ద్వారా విక్రయాల ను పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ రైతులకు కావలిసిన యూరియా నిల్వలు జిల్లాలో అందుబాటులో ఉన్నాయని అన్నారు. అప్ ద్వారా యూరియా బుక్ చేసుకుని కొనుగోలు చేయాలని సూచించారు. సహకార శాఖ ఆధ్వర్యంలో నిర్వహించ తలపెట్టిన గోదాముల నిర్మాణానికి సంబంధించి పనులు తక్షణమే చేపట్టాలని జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ జిల్లా సహకార అధికారి మనోజ్ కుమార్ ను ఆదేశించారు. జగిత్యాల రూరల్ మండలం జాబితాపూరు గ్రామంలో గోదాముల నిర్మాణానికి సంబంధించి ప్రదిపాదిత స్థలాన్ని పరిశీలించారు.జిల్లాలో పెరుగుతున్న పంటల దిగుబడికి అనుగుణంగా గోదాముల నిర్మాణానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. నాబార్డ్ సహకారంతో సహకార శాఖ ఆధ్వర్యంలో ప్రతిపాదిత గోదాముల నిర్మాణం తో జాబితాపూరు ప్రాంతం జిల్లాలో ధాన్యం నిల్వ కేంద్రం గా మారుతుందని అన్నారు. రాష్ట్ర గిడ్డంగుల సంస్థ ఆధ్వర్యంలో నిర్మిస్తున్న గోదాముల నిర్మాణాన్ని పరిశీలించారు. అదేవిధంగా అంతర్గాం గ్రామంలో ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణానికి స్థలాన్ని పరిశీలించారు. ఈ పరిశీలనలో జిల్లా సహకార అధికారి చెరుకు మనోజ్ కుమార్, జిల్లా వ్యవసాయ అధికారి వి.భాస్కర్, ఏ డి ఏ నాయక్, రూరల్ తాశీల్దార్ హాకీం మరియు తదితరులు ఉన్నారు.

## గీతంలో 2026-27 విద్యా సంవత్సరానికి ప్రవేశాలు

### గీతం స్కూల్ ఆఫ్ ఎడ్యుకేషన్ ప్రారంభం

### వెల్లడించిన ప్రోవీసీ ప్రొఫెసర్ డీ.ఎస్.రావు

**సంగారెడ్డి ప్రతినిధి, అక్షరకలం..**

హైదరాబాదులోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో 2026-27 విద్యా సంవత్సరానికి అండర్ గ్రాడ్యుయేట్, పోస్ట్ గ్రాడ్యుయేట్ కోర్సులలో ప్రవేశాలు కొనసాగుతున్నట్టు బుధవారం విడుదల చేసిన ఒక పత్రికా ప్రకటనలో వెల్లడించారు. ఒక కీలక విద్యా మైలురాయిగా, విశ్వవిద్యాలయం తన బహుళ విషయక అభ్యాస పర్యావరణ వ్యవస్థను మరింత విస్తరిస్తూ, గీతం స్కూల్ ఆఫ్ ఎడ్యుకేషన్ ను ప్రారంభించినట్టు తెలియజేశారు. హైదరాబాదు ప్రాంగణం ఈ ఏడాది అనేక కొత్త కోర్సులను ప్రవేశపెట్టిందని తెలిపారు. వాటిలో ఇంటిగ్రేటెడ్ టీచర్ ఎడ్యుకేషన్ ప్రోగ్రామ్ కింద నాలుగేళ్ల ఇంటిగ్రేటెడ్ బీఏ బీఈడీ, బీఎస్సీ బీఈడీ; బోవర్ స్కూల్ ఆఫ్ ఎంటర్ ప్రెన్యూర్ షిప్ సహకారంతో బీబీఏ (ఎంటర్ ప్రెన్యూర్ షిప్); అలాగే బీఎస్సీ మైక్రోబయాలజీ, ఎమ్మెస్సీ బయోటెక్నాలజీ, ఎంటెక్ రోబోటిక్స్ అండ్ ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్, ఎం.ఫార్మా (ఇండస్ట్రియల్ ఫార్మసీ -- పీసీఐ ఆమోదం పొందాల్సి ఉంది) వంటివి ఉన్నట్టు వివరించారు. ఈ మార్పుచేర్పులు, అభివృద్ధి చెందుతున్న పరిశ్రమ పోకడలు, సామాజిక అవసరాలకు అనుగుణంగా విద్యను తీర్చిదిద్దాలనే గీతం నిబద్ధతను ప్రతిబింబిస్తున్నాయన్నారు. గీతం హైదరాబాదు ప్రత్యేకత, దాని లిబరల్ ఎడ్యుకేషన్ ఫ్రేమ్ వర్క్ అని, ఇది విద్యార్థులకు వివిధ విభాగాలలో మేజర్, మైనర్లను కలపడానికి వీలుకల్పిస్తూ, ఆయా విద్యార్థుల అభిరుచికి అనుగుణంగా విద్యనభ్యసించ వచ్చని తెలిపారు. ఈ విధానం అభ్యాసకులను భవిష్యత్తుకు సిద్ధంగా ఉండే నైపుణ్యాలను పెంపొందించుకుంటూ, జ్ఞానంలో లోతు, విస్తృతి.. రెండింటినీ పొందేందుకు అనుమతిస్తుందన్నారు.గీతం ప్రవేశ పరీక్ష (గాట్-2026) ద్వారా గానీ, లేదా టీజీ/ఏపీ ఈఏపీసెట్, ఎన్ సెట్, నాటా, జేఈఈ, సీయూసెట్, క్యాట్ (ం+ ఱ ూూ జూూాజజు, చీజజు, చీూూ, జీజుజు, జఖజు, జూు), ఇతర గుర్తింపు పొందిన జాతీయ, రాష్ట్ర స్థాయి ప్రవేశ పరీక్షల ద్వారా కూడా ప్రవేశాలు పొందవచ్చని తెలిపారు. అర్హత పరీక్షలో చూపిన ప్రతిభ, పనితీరు ఆధారంగా, విద్యార్థులు ట్యూషన్ ఫీజు, ఆహారం, వసతిలో వంద శాతం వరకు ఉపకార వేతనాలను (స్కాలర్ షిప్) పొందవచ్చని పేర్కొన్నారు.విశ్వవిద్యాలయం నిర్వహించే జాతీయ-స్థాయి ప్రవేశ పరీక్ష (గాట్-2026) జూన్ 28న దేశ వ్యాప్తంగా ఆన్ లైన్ విధానంలో జరగనుందని, దానికి దరఖాస్తు చేసుకోవడానికి చివరి తేదీ జూన్ 26న అని వెల్లడించారు.గీతం, హైదరాబాద్ ప్రాంగణం తన స్కూల్ ఆఫ్ టెక్నాలజీ, సైన్స్, బిజినెస్, హ్యుమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్, ఆర్కిటెక్చర్, ఫార్మసీ, పబ్లిక్ పాలసీ, కొత్తగా స్థాపించిన స్కూల్ ఆఫ్ ఎడ్యుకేషన్ ద్వారా వివిధ కోర్సులను అందిస్తోందన్నారు. కృత్రిమ మేధస్సు (ఏఐ), డేటా సైన్స్, సైబర్ సెక్యూరిటీ, బయోటెక్నాలజీ, ఎంటర్ ప్రెన్యూర్ షిప్, ఫార్మసీ, ఆర్కిటెక్చర్, సైకాలజీ, ఎకనామిక్స్, మీడియా స్టడీస్, టీచర్ ఎడ్యుకేషన్ వంటి పలు అభివృద్ధి చెందుతున్న రంగాలకు అనుగుణంగా కోర్సులను రూపొందించినట్టు తెలియజేశారు. గీతం హైదరాబాద్, 350కి పైగా ప్రముఖ నియామక సంస్థలతో బలమైన సంబంధాలను కొనసాగిస్తూ, విభిన్న రంగాలలో ఉద్యోగ అవకాశాలను అందిస్తోందన్నారు. గీతం హైదరాబాదు పరివర్తనాత్మక విద్య వ్యక్తులను అర్థవంతమైన వృత్తిని నిర్మించుకోవడానికి, సమాజానికి దోహదపడటానికి శక్తినిస్తుందని తాము విశ్వసిస్తున్నట్టు గీతం హైదరాబాదు అదనపు ఉప కులపతి ప్రొఫెసర్ డి.ఎస్.రావు తెలిపారు. స్కూల్ ఆఫ్ ఎడ్యుకేషన్ ను ప్రారంభించడం, రోబోటిక్స్, ఏఐ, వ్యవస్థాపకత, జీవశాస్త్రాలు, ఇతర అభివృద్ధి చెందుతున్న రంగాలలో కొత్త కోర్సులను ప్రవేశపెట్టడం వంటివి, వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రపంచానికి విద్యార్థులను సిద్ధం చేయాలనే గీతం నిబద్ధతను ప్రతిబింబిస్తోందన్నారు. లిబరల్ ఎడ్యుకేషన్ ఫ్రేమ్ వర్క్, బహుళ-విషయాల అభ్యాస వాతావరణం ద్వారా, విద్యార్థులు వారి ఆసక్తులను అన్వేషించడానికి, విమర్శనాత్మక నైపుణ్యాలను పెంపొందించు కోవడానికి, భవిష్యత్తుకు సిద్ధంగా ఉన్న నిపుణులుగా, ఆవిష్కర్తలుగా, నాయకులుగా ఎదగడానికి తాము అవకాశాలను కల్పిస్తున్నట్టు ఒకింత గర్వంగా వెల్లడించారు. ఇతర వివరాల కోసం ఖఖఖ.స్త్రఱ్ఎ.వసబను సందర్శించాలని సూచించారు.

## అంగన్వాడీలు ల, ప్రాథమిక పాఠశాల బలోపేతం కావాలి.....

### వయసులను బట్టి ప్రాథమిక పాఠశాల,అంగన్వాడి సెంటర్ విద్యార్థుల నమోదు శాతాన్ని పెంచాలి.....

### - జిల్లా కలెక్టర్ ప్రతిమాసింగ్....

**మెదక్ /కొల్చారం జూన్ 17(అక్షర కలం):-**

ప్రాథమికపాఠశాలలు ,అంగన్వాడీలు మరింత బలోపేతం కావాలని, అంగన్వాడీలు ప్రాథమిక పాఠశాలల్లో విద్యార్థులు నమోదు శాతాన్ని పెంచాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. బుధవారం నర్సాపూర్ మండలం రెడ్డిపల్లి గ్రామంలోని అంగన్వాడీ కేంద్రాన్ని ,ప్రాథమిక పాఠశాలలను డిఆర్డిఓ, డీఈవో ,డిడబ్ల్యూఓ, గ్రామ సర్పంచ్ తో కలిసి సందర్శించారు.జిల్లా కలెక్టర్ అంగన్వాడి కేంద్రంలోనీ చిన్నారులతో ముచ్చటించారు.ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు పుస్తకాల పంపిణీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా అంగన్వాడీలు ప్రాథమిక పాఠశాలలు మరింత బలోపేతం చేసే దిశగా చర్యలు తీసుకుంటున్నట్లు అంగన్వాడిలలో , ప్రీ స్కూల్స్ లో,ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు, త్రాగునీరు, టాయిలెట్స్,విద్యుత్ లతోపాటు అన్ని సౌకర్యాలు కల్పించి విద్యార్థులకు అసౌకర్యాలు లేకుండా చూడాలన్నారు. అంగన్వాడీలలో, ప్రీ ప్రైమరీ పాఠశాలల్లో నమోదు శాతాన్ని పెంచాలని, తల్లిదండ్రులు ప్రైవేటు పాఠశాలల వైపు మొగ్గు చూపకుండా ,ప్రభుత్వ పాఠశాలలను ప్రైవేటు పాఠశాలలకు దీటుగా తీర్చిదిద్దాలన్నారు. అంగన్వాడి టీచర్లు , ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు సమన్వయంతో



విద్యార్థుల వయస్సును బట్టి అంగన్వాడి, ప్రాథమిక పాఠశాలలో నమోదు చేయించాలని అధికారులు ఆదేశించారు. అంతకుముందు ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు కలెక్టర్ పుస్తకాలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి రాజు, జిల్లా సంక్షేమ అధికారి హేమ భార్గవి,ఏ ఎం ఓ సుదర్శన్ మూర్తి , ఎంఈఓ తారా సింగ్ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by Pittala Ramakrishna, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana) Printed at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada,Nalgonda - 508 001. (Telangana) Published at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana)Editor: PITTALA RAMAKRISHNA, Cell: 9396218955